విశ్వసార దర్శనము 2వ భాగము

వేదాంతగ్రంథములు

శ్రీ రస్తు.

విశ్వగుణాదర్శము.

రెండవభాగము. వచనము

ఇది

మంగు వేంకట రంగనాథరావువలన

ముద్రించి ప్రకటింపబడియె





మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ.

1914

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

వెల 0—2—0

శ్రీరస్తు.

శ్రీవిశ్వగుణాదర్శము.



ద్వితీయభాగము-వచనము.

శ్రీకాంచీనగరమునకు భూషయు, భజించువారలకు గర్వమంజరియు సమరసేనలకురక్షయును, భూపతికిసర్వసంపదయు నగుకాంచి కామాక్షి విలసిలుచున్నది, అనియద్భుత ప్రమోదంబులొంది, కామాక్షినుద్దేశించి, ఓదేవికామాక్షి నీదంతరుచిమొల్లలను, మోముచంద్రబింబమును, లోచనములు నీలోత్పలములను, వాక్కుమధువును హసించునుగాదె, కృశానుడిట్లనియె కామాక్షి, సౌందర్యమభినందనీయంబైయున్న నువ్వర్థంబైకనుపట్టెడు, మగడువిరూపాక్షుండయ్యె కామహంత, గిరిరాజకుమారిపుత్రుండు గజముఖుడులంబోదరుండు, కావుననంబికాత్ర్యంబకుల దాంపత్యంబనుహాసంబుగాదు, మఱియునీయుమ సర్వమంగళ, యతడుశ్మశానవాసి యీమెహైమవతి, యాతడుభిక్షువు ఈశంకజాన నకుంకుమాంతయతడు, భస్మముపూసికొన్నవాడు, ఈమెయరాళకుంతల అతడుజటామండల భీషణుడు, అనినవిశ్వావసుండిట్లనియె, వయస్యాయిట్లనకు ముక్తిత్రివాసుడుగానీ, పితృవనంబున నుండనీ, సర్వగణంబులదాల్ప నీశివుండుసుభగుడె, సహజంబగు సౌందర్యంబు, గోబంతవడదు నాచుచుట్టికొన్నను, అసలునగలిసియున్నను అళులుగ్రమ్మిననువనజంబు సుందరంబుగాదా, పరమణీయుడగు పూరుషుంజూచి, రమణిరంజిల్లు వాడెపురుషుండు, రసికునిచిత్తము రంజింపజేయునదశ్లోకము, ఇక్కడమిక్కిలి చిత్రముగలదువినుము, శివాక్ష్యాలోకనంబున గారిణుడుజయింప, బడెననివిందుము కానియిచట, కామాక్ష్యాలోకనంబున శివుండుజితుడయ్యె, ఇచటవ్యత్యయమయ్యెజమీ పార్వతీకిప్రత్రిభా

గ్యంబును, పుష్కలమయ్యె హిమగిరిసుతా, ప్రథమతనూజుండు.

ద్వితీయకుమారుండు షడాననుండై, పంచాస్యుండగు తండ్రినధి
కరించె, కైలాసవాసియగు చంద్రమానుండు. సహకారమూలంబున
నాపర్భసించె యతనియవలోకనతనూభవులగ్నిభవులు, యాతనిభార్య
యు భూషలును, నాగరాజ. అనిన గృశానుండు చెలి యేల విశ్వవిలక్ష
ణచరిత్రుండగు రుద్రునిక్షించెదవు లోకంబుల గన్నులకు జలునసంపాదిం
పగోరు జనులజాడుము గానిపశుపతియస్థాణువునైన సీతనింబోలె నశు
భశీలింపెట్టినవారిం గానము. అనిన విశ్వావసుండిట్లనియె. సఖారహ
స్యము వచించెదవినుము. గంగాసంగతివలనను, జలివలనను, స్వర్గంగా
చంద్రసంబంధమువలనను, గలిగిన శైత్యమునుబోగొట్టుకొనుటకు కుంప
టింబోలె నగ్నినేత్రమును శివుడు ధరించినాడు. కృశానుండిట్లనియె. నౌ
ర, తుషారకరశకలంబును, నభోగంగను, గంగను ధరించుటచే జల్లనైన
శిరముగలిగియున్న పన్నగాభరణునకు నభిషేకము చేయనేల. అనిన వి
శ్వావసుండు నీకుదగిన ప్రత్యుత్తరమిచ్చెదవినుము. లలాటంబునన గ్నినే
త్రము ధరించుటచేతను, విషపానము చేయుటచేతను, విషధరముల భూ
షణంబులుగ ధరించుటచేతను, శరీరతాపముగలిగియున్నాడు. కావున
గంగాధరుండైనను అభిషేకము కావలెను. అగునది యట్లుండనిమ్ము. ప
కలంబున నీచందురుండాకసంబునిడిచి శివునిశిరంబున గంగాతరంగంబుల
గృశాంగుడై యుండె. సువర్ణభూధరముకేలమున ధరియించియు కృత్తివా
సుండు కపాలంబుగొని బిచ్చమెత్తనేల. మఱియు నీలుబ్ధుండు లక్ష్మీవి
భుని యాచించెడి శీతకరుండు సముద్రసూనుడనని చెప్పుటకై యాస
ఖా కపలిపడతియగు గంగగర్భంబున శివునిశిరంబుననున్నవాడు. అనిన
గృశానుడు. అవును నైన నీలుబ్ధుండు ఫలాకాంక్షులచే గోరబడదగిన
వాడుకాడుసుమీ. సూక్ష్మసితాంశుకలాభూషను, హైమధరపదనివిష్టుం
డును, అపటుండును నైనను యీలుబ్ధుండె యామయహస్తుండై దండులస
త్వమున్నను, భిక్షుకుబోవుచున్నాడు. చూడుము. ముక్తాశ్రితయు, విష్ణు
పదోద్భవయు, గాంగేయప్రకృష్టసూత్పాదనియునగు గంగరత్నాకర

నిత్యసంగయయ్యు కపర్ది కాశనుపిషునదు. మఱియు, సర్వలోకముఖసమృ
ద్ధిగలదియు, ఉద్వృత్తాంబరీకనవానసయు గలదియు నగు గంగ వాని
సిరసుననుండి యనిని స్నానాసదోసమున నెజహ్నుముని యజ్ఞభూమిముం
చె. మఱియు తాసీశుడుచేత బంగినకొంపయు… … మిత్రుడు
వెండికొండయు నినెమైనను నిప్పుంటు బిచ్చమెత్తును. …టిలిపిథులు
స్నానానికి భాగ్యమొగ్గగలుగును. ఇంతేల కృత్తివాసుండు విరుద్ధస్వం
డతని గొంపావసేల. వినుము. …బున జటంబున చా…త్రితేజంబును ల
లాటంబున నగ్ని తేజంబును, …ంబున ఫణిమహామణితేజంబును దాల్చి
వాడంధకారిత్వమొంది. అంకమున దారికాని మనస్కరంబున దారకా
ధిపతినిధరించుచు సుదృగంగీకరింపగు వృషడకీకాత్స్యప విభాసిల్లెడిగం
జు విశ్వావసువు. పలయాంశబ్దశ్లేషలచే దూషించెదు. అనద్వ్రశనదాన్య
తాస్తుత్యుడగు మృత్యుంజయునివినుము. మార్కండేయునకు జిరాయు
వొసంగె. భగవత్పాదోద్భూతయగు గంగను భగీరథున్కిచ్చె. రావణ
బాణాసురులు పాపులైనను గోరినవరంబులిచ్చెను. అతనివలన సర్వ
లోకములు సంతసించినవి. కృశానుడు. ఫణిభూషణుభాషలు వృథా
వాదములె. ఏమనిన రాక్షసులకు వరములిచ్చినాడు, లోకములకు తన
కుకూడ కష్టము తెచ్చికొన్నాడు. గావున నీతనిదానమునీ కేల గున్నది.
విశ్వావసుడు. ఓరీ కుటిలబుద్ధిగుణముకూడదోషమని ఘోషపెట్టెదవే
ల. రాక్షసులకువరదానముచేయడేని లోకములను నశింపజేయుదురు.
పుండరీకాక్షుని దయకు ఫలముకనుపించదు. మానుషాదిజాతులయందు
విష్ణువుదయింపడు. సేతువుకట్టరు సీతపుట్టదు. అది లేనిచో మనుష్యులుభ
వార్ణవముదాటలేరు. తరగలనుండి వెడలు చలికరువలిగల కంపానదీతీర
స్థితసహకారమరందంబున నభిషిక్తుండును కృపాసముద్రుండునగు నీయే
కామేశ్వరుడు భక్తులకు నభీష్టంబులిచ్చుచుండు. పురస్థాణువును నీశు
డగుచుండు గావున కంచియందుండు నల్పవస్తువైనను గొప్పదగును జు
మీ. కృశానుండిట్లనియె. ఎమోయి యన్యోన్యవిరుద్ధ దేవాకారింతయు
గునీకాంచిన నేకాంచితమతిను… విను మొక్కడుతూర్పున నేజో

కడు పడమట నుండిరి. ఒకడు వినాయకునధఃకరించె. మఱొకడు పురస్కరించికొనియె. ఒకడష్టమూర్తి, రెండవవాడనష్టమూర్తి, ఒకడగజాతిఁ వారించె. ఇంకొకడగజాతిఁ వారించె. ప్రాక్పశ్చిమంబుల నిరువురుదేవులుండిరి.

అట్లు వారిచరిత్రంబును విరుద్ధంబె. ఒకడు ద్విజరాజునధఃకరించి నొకడుశిరంబున నెక్కించికొనియె ఒకడాకాశగంగను బదంబులఁదాల్చె నొకడు శిరంబునఁబెట్టె. మఱియు నీకాంచియందుండు ప్రాగ్దేవత హిరణ్యగర్భమహాసవనిరతుఁ ద్రుంచె. ప్రోచె. గజముంగొట్టె. గజములఁగాచె. ఇవి యీహస్తిగిరి పూర్వోత్తరదిశల జూడందగు దరానుషంగులు సుగదానుషంగులునగు జనులు తన్నివారణకై హరినాశ్రయించి హస్తిగిరియందుండి తదనుగ్రహంబున దేహక్షయంబునొంది దరానుషంగులు సుగదానుషంగులునగుదురు. విశ్వావసుడు మిత్రమా యట్లనకుము. కాంచియందేకరూపదైవమొకలదు. అదిఫణిపతిసరస్ఫురణీతనాయక ధరోత్తమాంగశోభితుడై యుండె. అతడె పూర్వాపరదిశలనుండె. ఓహో యేమినాకపవేళిమభాగధేయముదొరికెను. దేవతాయువతీగీతుండయి పొద్దుట పద్మాసనుడును మునిధ్యాతుడై పాండవదూతకన్నులకగపడెనే. కృశానుడు తగనిపనిచేసిన యితనినేల వినుతించెదు. దానుజగంబులకెల్ల నీశ్వరుండయ్యు భాగ్యహీనులగు పాండవులకు దూతయయ్యె. వెలుగులఱేడు మిడుగురుబురుగులపిల్లలయింటనున్నట్లు దాసులకుదాసుడయ్యె. ఇది గొప్పవారికింపగునా. విశ్వావసువు వినుమోయీ పురోభాగీ కల్యాణగుణాకరుడగు భగవంతుని దూఱెదవు. కవిత్వమునను గాంభీర్యమును సంపదకు దానమును, ప్రభువునకు శౌర్యమును, గురువునకు విద్యయు, సత్కులప్రసూతునకు సదాచారపూర్తియు, మహాత్మునకు సౌలభ్యమును భూషణంబులు, అని విమానంబుసాగించి, వికసించిన తెల్లదామరలసొబగును నిరసించు లోచనములుగల విజయరాఘవులీగృధ్రసరస్తీరంబున విరాజిల్లుచున్నవాడు. ఇయ్యదిజటాయుతీర్థంబనంబరఁగిన గృధ్రసరోవరపరిసరంబునబెరిగిన పారిజాతము. ఇయ్యదిశాఖాశతికు

పరిభాగంబున నొప్పు సుమనస్సంచయంబు కిందనుండు. మఱియు మిగుల బత్తిగలిగి జనులనుద్దేశించి భుక్తిముక్తులంగోరు జనులారా యిటువినుడు. హితుడగు గృధ్రరాజును సంస్కరించిన వీరుండును, ఆశ్రితవాత్సల్యుండునగు విజయరాఘవున మస్కరింపుడు. ఇక్కడనొక్క యక్కజంబుగలదు. వంధ్యలు బిడ్డలంగోరి యీవిజయరాఘవుం బ్రార్థించెదరేని యుడికిన పెసలును సరసిజనేత్రు ప్రభావంబున సంకురించు తోడనే వారలకును బాలకరించు కృశానువు నిజహస్తమహిమకు ననుహస్తస్థితిగల విజయరాఘవునే లభినుతించెదవు. శుకస్తుతుడు, హంసమయూరవాహముఖస్తుతుడు క్షీరసముద్రతీరవాసంబుగలవాడును గరుడాసనుండునయ్యు గృధ్రసరస్తీరంబునయున్నవాడు. విశ్వావసువు, అదిదయాసముద్రుడగు నితనికి భూషణమేసుమీ. తమఃపారంబును. అస్తామయంబును, నిత్యసూరిస్తుత్యంబునునగు ఉత్తమపదంబునయున్నను భక్తానుగ్రహ కారణంబున గారులనేత్రానందంబుకొఱకిట్లు సాన్నిధ్యంబుచేసె.

అని దక్షిణంబుగ విమానంబు వోనిచ్చి హర్షంబున, ఇదియె గంగ, సింధువు, సరస్వతి, భవనాశిని, తుంగ, కాళింది, కావేరి, పాపవిమోచ నిశ్లోకధారల శమింపజేయునది. సజ్జనులిందు స్రుంకులిడుదురు. మూర్ఖులకైనను జ్ఞానోదయంబగు. అట్టిపాలేఱు మునిగిన మనుజుల దురితము లడచెడు నీదుగ్ధనది నాపాపంబుల బోగొట్టుగాక బుధులనుతింతురు. తనుతాపమార్చును. కృశానువు అవునైనవిధిచే నీరసయయ్యెజుమీ. లేశము కాలుష్యములేకున్నను మధురయయ్యును సముద్రసంగంబుగలదయ్యె. విశ్వావసువు. గుణమును దోషముగజెప్పెదవు. సముద్రసంగంబున బవిత్రయయ్యె. అట్టిజలంబులస్నానంబాడినం బంకంబడంగు. జ్ఞానంబొదవు. అనియిట్లు బుధులు తలచెదరు. మఱియు దక్షిణంబుగబోయి, యీబాహానదియందు నవగాహంబొనరించిరేని మోహంబులు నశింపంజేసి మంచిబుద్ధిని కలిగించి పాపంబులులయంబునొందించి యొద్దునగాపురమున్న జనులకు శుభంబులొసంగు. దీనియుత్తరంబున శుద్ధశ్రోత్రియులకు నివాస యోగ్యంబగుగుణంబుల నొప్పు నీయగ్రహారంబు[illegible]

పికములకింపుగ బాడు కోలంబనికురుంబంబులంగల యీబాహానదీ తీరత
రుజని తమరందతుందిల జలంబులంగలకృత్రిమకుల్యలనొప్పుచు నాత్రే
య గోత్రోద్భవులగు ధాటీసుహాల క్షేత్రంబై యనవరతసవనహవిర్గం
ధబంధురంబై నయురశాణీపాలంబను నగ్రహారంబు విలసిల్లుసాధ్యగ్రసర
యూపేతంబును రఘునాథ రక్షితంబునై యీపురంబు సాకేతంబురీతి
నొప్పుచున్నయది. మఱియు రెండు నదుల తీరంబులాలోకించి చారుగు
ణంబుల సన్నాళీయుక్తములై యీయగ్రహారంబులు ధరణికిను దగ్రహా
రంబులబోలె వెలిగెడు కృశానుడు. సుస్మృత్యముక్తారహితులై యిదం
డు జనులు యీపురంబుల నగ్రహారంబులని యెట్లందురు. విశ్వావసువు
సఖుడాసీనునిందయని పీకినిస్తుతిన చేయుచుంటివి. సంతసించితిమిత్రమా
యీమాండీరమండలంబు సొబగును. మనోజ్ఞతను జూడుము. యీనదీతీ
రంబున నగ్రహారంబులును బ్రహ్మాగ్రహారంబున నుత్తమబ్రాహ్మణవర్ణం
బును, బ్రతివర్గంబున యజ్ఞంబును బ్రతియజ్ఞంబున స్తోత్రశస్త్రాది శ్రవ
ణంబును దనరుచుండు.సుధానిధి డిండీరఖండ యశోమండనులగు పండి
తులుగల తుండీరమండలంబుపావనంబైనయది ఇదియలిగీతమైనది.

ఇదిపాపహారంబగు నదియని యందఱు తలంతురుగాదె. కృశా
నువు పాపభూయిష్ఠంబగు నీకలియుగంబున నధ్వరకర్మ నాచరించు వీర
లుచరితలు కోవిదుల కెల్లనమ్మంగలుగు. ఋత్విక్సంపత్తిలేదు. యజ్ఞక
ర్తలు కుశలురుగారు. దోషరహితులుగారు. విశుద్ధద్రవ్యం బలభ్యంబు
హృదయశుద్ధిలేదు. అల్పధనులు కృపణులు సోమయాజినిగావలె. దీక్షి
తుడను గావలెనని కోరుచుందురు. ఊరకపశువధంబు చేయుదురు. మఱి
యునిట్టివిప్రులు యథావిధి శౌచ మొనర్పజాలరు. ఆచమన స్నానంబు
లునుచ్ఛరింపనైన జాలరు. హోమంబెక్కడ, అనుష్ఠానమెక్కడ, య
జ్ఞంబులెక్కడ, విశ్వావసువు.మిత్రుడానీవుస్థూలబుద్ధింగొనిమృషావాద
ములాడుచున్నావు. శిష్యులవలన విత్తంబు గొని విద్యలభ్యసించివిద్వాం
సులగు ఋత్విజులవరించి భగవత్ప్రీతిగ నంతర్ముఖులు సంతతము యజ్ఞం
బులొనరింతురు. భగవదారాధనకు నర్హంబగు ద్రవ్యంబులేదని యజ్ఞం

బలుమానువారలు గారు. కేవలస్వవర్ణ్యంబు భగవత్ప్రీత్యర్థంబుగాదు. కావున శక్తికొలది శుద్ధద్రవ్యం బార్జించి భగవత్కైంకర్యంబు నర్పింపగు యజ్ఞంబు చేయలేకున్న నుభగవదారాధనంబు తనశక్తికొలది చేసినేనియు దియుయజ్ఞంబగు. హింసవలన పాపంబుగలుగు. యజ్ఞంబున పశుహింస పాపంబుగాదు. కనుక వైదికులు యజ్ఞంబున పశుహింసకు నిందితులుగారు రామానుజగురుండును యాగంబున పశువిశసనంబున ఘంబుగాదనియె. ఇదిగాకనునాడు గురుద్వేషిగాడు. హింసాంతరంబులంబోలె యజ్ఞంబునను పశువధంబు పాపంబని బౌద్ధులుతలతురు. అదినిజమగునేని పరస్త్రీలయందువలెనే తనధర్మపత్నియందును సంతానంబుగనుట పాపంబెయగు. ఇంకొకటివలియుము, ఋత్విగాదులయందు శుద్ధిలేదని యజ్ఞంబులు మానిరి. ఆచార్యులయందు శుద్ధిత్వము లేదని, చక్రాంకనమంత్రగ్రహణాదులు మానినారా. కొందరుభగవదాజ్ఞాసిద్ధములై వేదశాస్త్రపురాణస్మృతీతిహాసాది సమ్మతములైన క్రతువులను శిష్టాచారాంగీకృతములైనను చేయక తమయుకల్పించికొన్న దుష్కృత్యములె చేయుదురు. అహాహా తాడెక్కికోతి పనమ్మోల్ల జెరిచినట్లు వీరుయజ్ఞంబులంజేయు వారిని గూడశిక్షింతురు. ఇంతేల పశుహింసనంబున బహుపాపంబుగలుగునని వెరచెడు వైష్ణవులు చక్రాంకనంబును విడువదగు. యోలయనిన, భగవత్ప్రీతికరంబును, సకలమతసమ్మతమునగు యజ్ఞముకంటె శిష్యులకు దాపకరంబగు చక్రాంకనంబుఫలవిరహితమైనది. కొంచెములాభముకలిగినను, జారచోర కిరాతులవలన గలుగును. చక్రాంకనంబు చేయించుకొనుట కందరునొప్పరు. శ్మశానుడు నవ్వి ఓపుణ్యాత్ముకా. కాలినశంఖచక్రముల నానభుజములు గాల్చుట యజ్ఞంబుల పశువులహింసించుట తోబోల్పదగదాయనిన విశ్వాసనుండిట్లనియె. ఓహో గుణదోష తారతమ్యమెరుగనివాడా వినుము. వేయిమేకలజంపుటకన్న నొక్కవిప్రునిని గాల్చుట పెద్దది. కాబట్టి తప్తచక్రాంకనంబు శాస్త్రసిద్ధమయ్యెనేని వేదసిద్ధంబులగు యజ్ఞంబులీచక్రాంకనంబులోదల్యంబులు చేయదగవె. అనేకశ్రుతిప్రమాణంబులచే యజ్ఞంబులంబశువిశసనంబు ముఖ్యంబని సిద్ధించుచుండ

నీతోవాదించుట చేతిలోని రేగుపండున్నదని వాదించునట్లున్నది. పలువ్యర్థవాదము. అనివిమానము నవలకుబోనిచ్చి శిరంబుకంపించుచు రమణీమణీ మంజులమంజీర శింజితరంజితంబును, సుందరానురక్త యువజనగణంబునుగలిగి సంజీవనంబునొందిన కందర్పుండిందున్నవాడనందగి చెంజిపురంబొప్పుచున్నయది. ఇచ్చట వేదవేదాంత, వేదాంగస్మృతీతిహాస పురాణ తర్క మీమాంసాది సమస్తవిద్యావైశద్యంబుసంపూర్ణులగు బ్రాహ్మణోత్తములుగలరు. ఇన్నగరంబున గరమ్యాపాత్రికారాదిసాధనంబులంబట్టిచూడ రాజభటులు యుద్ధంబులంజేసి శిరంబులుజెగి రక్తంబు గారి విప్రపలాబ్ధిపొందరింబై యుండునదిగాన నొప్పదయ్యె. విశ్వావసువు. వయస్యా గుణాలవాలమగు నీపురినిసిందారూపంబున బ్రశంసయే చేయుచున్నావు. కృశానువు. పురాతనపురాంతరంబుల బరిపాలించిన నరపాలురు యుద్ధమునప్రరంతమునందియు నీపురము ననేకాపురముంజేయ గోరుదురేమివింత. అని నిరూపించి పెరపునొంది, యిప్పటివారికేమి, పూర్వపువారికేమి రాజులకు ఇట్టి యవివేకముగలదది యనివార్యముగదా. ఏమనవినుము. గొప్పధనముకలిగినను, ఊర్జితంబగు రాజ్యమున్నను, శృంగారాంగనలున్నను, సేనలతోవచ్చి శత్రురాజ్యముగొనజూచి రాజులు యుద్ధంబులజత్తురు. విశ్వావసువు, విరుద్ధబుద్ధీ యిదివివేకమే. సంపదవార్షికతుక్క్యవంటిది. ప్రభుత్వము మెఱపుంబోలునది. స్త్రీలస్థిరయౌవనలు. చమురులేని దీపమువంటివి శరీరములు. కావున రాజులు జ్ఞానంబునొంది నాకలోకంబుచేకొన యుద్ధానలంబున దమశరీరంబులువేల్తురు. ఈచమత్కారంబువినుము. భటుండుయుద్ధంబునగాయంబునొంది రక్తంబు ముఖంబున గలుగ నప్సరయు ననురక్తముఖయగు, భటుండతను సాయకఖండితాంగుడయ్యెనని యదియు ఖండితాంగయగు మృతుండగు వీరుండు యుద్ధానలంబునంబడుటంజేసి యుజ్జ్వలశరీరుండై, దివ్యవిమానంబెక్కి, చేతులజేజేనాతి కుచంబులంబట్టికొని, దానిచే జేయబడిన నఖక్షతంబులుగలిగి, విప్రభంబునుభూమింగవుంగిలించికొన్నదియు, కృపాణంబుపాణింగలదియు శత్రురాజులచే జేయబడిన గాయములు గ

...దయునగు భగవానుని వాహనమును యాచించుచున్నాడు. అగ్ని సమానమగు
ఘోర శార్ఙ్గకోదండమును, సునాభమును, లఘుజలయునగు పినాకిని, గరుడ
సదృశ వాహనము. సేవింపబడుచున్న దేవనాయకుడైన విష్ణువు వైకుంఠము విడి
చివచ్చి క్రీడార్థంబై సంచారించుచున్నాడు. వేరొక వైపునను వినూతనం
బు దర్శించినంత, ప్రమదానుకీర్తిమత్తము గానుపించెను. నా
పూర్వకృతి సుకృతంబు ఫలించినది. భగవంతుడు ప్రసన్నుడయ్యెను.
నా పాపములన్నియు నశించెను. ఉత్కంఠంబు సుదినంబు. మరియు వరాహ
స్వామియు. [illegible] సురాసుర సేవితుడు, [illegible]
ఆదిదేవుడును, సదాసదాత్మస్వరూపుడును, ఆనందనిలయుడును, [illegible]
కేతనుడునగు వరాహస్వామిని మూర్తి గనిగనిగించుచుండగా. భూమి మైత్రే
యుగంధర పినాకినీతీరమున నావిర్భవించి, కరంబు, కరశిరోదేశంబునం బె
ట్టుకొని, [illegible] భక్తితో [illegible] కీర్తించుచు ఆ వరాహమూ
ర్తిని సేవించుచుండెను. [illegible] కృష్ణుండు, భూభారము నణచి యా
[illegible] జన్మించినాడు కటకటా ఇక మునుజులెల్ల నీ
[illegible] మాశ్చర్యంబు. [illegible]
[illegible] మహాసత్త్వమైన [illegible]. మరియు, కూర్మవరాహాద్యవతారంబు
లు భగవంతుడైనను, [illegible] భాగంబు [illegible].
జగదాధారుండగు వరాహమూర్తి ప్రభావంబు [illegible]. ప్రభుపు
[illegible] ప్రసాదమును నగు దేవుండు హిరణ్యాక్షుం [illegible]
సంకల్పమున మునిగిన భూమిని తెచ్చినాడు. మిగుల భక్తిగలిగి యజ్ఞవరా
హుం గొలిచినాము నుద్దేశించి, మాయావరాహ దీర్ఘంబగుదంష్ట్రి
యు నగ్రభాగంబు సముద్రంబుల [illegible] తన్నుద్ధరించినందున సంతసించి
భూమి ప్రణామంబులు చేసెను. తన్నానుగ్రహంపుమని [illegible], ఆ దేవము
[illegible], నేమియాశ్చర్యము అని విమానం బెక్కెను [illegible]
[illegible] మందారపుష్పంబులనొందు [illegible] కల్పవృక్షంబుల [illegible]
సుస్నిగ్ధంబగు [illegible] తరంగ భ్రమణంబున క్రీడించు శైత్యసౌరభ్య
ంబులుగల మందానిలంబు [illegible] శాంతి నొం

దుచు స్తోత్రప్రస్తుతుగాదె. రంగపురింజుట్టి కమలాలంకృతంబై యూయు
తంబై యొప్పుచు తమోనివారకంబగు కావేరీప్రవాహంబు వినుతించె
దం. సకలమనుజవ కలుషహారణ బద్ధకంకణయు, నిజతీరస్థిత సాంద్రతమసా
లరసాల హింతాలతాళవకుళకుంద చందనమందార కదంబకదంబకజం
బూసంపూర్ణయు. పర్ణకుసుమ పలాశసమృద్ధ కపిత్థలోధ్ర నీరంధ్రపాట
లపటల జటిలక్రముక ప్రముఖ వికంకట విటపిమంజరీపుంజంబుల వహిం
చి శ్రమశమ కరమకరంద రసగ్రసనేచ్ఛంబును భ్రమరసముదయవి
భ్రమంబునం గళింక తనయు ననుకరింపుచు

భవశోషకరియు, భవపోషితయు, సువర్ణయు, దుర్వర్ణసుచిఫేనసం
బున నసహ్యాసుతయగు గంగనుపగిమెడు కవేరకన్య.........మఱియు
నత్యంత భక్తిగలిగి "ఈకావేరికాంతుడు స్వర్ణవంతుండు. కావేరిహే
మాపగ వీరిదాంపత్యమును హూర్తమై యొప్పెడిని" కృశానుడాక్షేపించి
"పరిశోభి తామ్రపార్శ్వయు మధ్యమున రంగరాజ తస్ఫురితయు
నగు నియ్యది యెట్లుహేమాపగయగు" విశ్వావసువు "సీదూషణయు
సీధునికి వినుతిమెయయ్యె" పీతాంబరాలం కృతమధ్యభాగయు కల్హార
మాలాకమనీయ వేణియునై సహ్యగిరికుమారి పతిసమీపమునకు జను
చున్నది కనుము! ఊర్ధ్వమునమన్న పూగుత్తులుగలిగియున్న తిమ్మలైచ
రులదరినున్న తరువులు తెలుపుగలవలునల దంబుచుట్టినది దాటుటకు జ
తనంబుసేయు తెరువరుల కరణినున్నవి గంటేసఖుడా! "లోలలోచనా నూ
త్న కేళీయోగ్య సారంగముఖ్య భూరుహాపూర్ణ గృహారామంబులును,
సకలశాస్త్ర పారంగతులగు పండితులును గలిగి యీశ్రీరంగంబెంత వి
లసిల్లుచున్నది. "అని చక్రగగని యిట్లనె ఆరామవాపికల నివసించి
తర్కంబు లుపన్యసించు లీలోద్యానవనంబుల జెలగు కోకిలలు భాష్యం
బు పఠియించు, కేళికా సీలకంఠంబులు మాటికిమాటికి గర్మజ్ఞానకాం
డంబులు చదివెడు శారికలు కారికలస్పష్టంబుగ పఠియించు నెంతవింత
యయ్యెడు. సకలసంగ విముక్తులగు యోగులు ప్రతిదిన ముదయంబు
నం గావేరినిర్మల పవిత్రజలంబుల స్నాతులై కన్నులు మూసుకుగుండ లీ

శశియును విలోకించి సంతుష్టులై సుఖంబుగ కాలంబు క్షేమంబుగ బుచ్చు
చున్న వారలు. శ్రీవత్సంబున గలిగి శ్రీరంగ నాయకుండై యుండు రంగని
కి నా మోహంబు నశియింప నమస్కరించెద. "ఫణిపతిభోగశయుండును,
రథాంగశయుండును జగదేక కారణుండును నారదేంద్ర రక్షకుండునగు
నిరతిశయ శ్రీరంగధామ నిధానంబున కేను కేలోడ్చెదను. "శ్యా
మోష్టంగఁ దూఫలోజ్జ్వలుఁడై శృంగారాగ్రసరుఁడై భుజగాన్వ
యంబునొంది శ్రీరంగస్థల నిత్యవాసిరసికుఁడై పారావారాంతరమయమున్న
రాజపద్మనికర నిశ్శంకంబుగ బరిపూర్ణుఁడై రంగనాథుఁడు చిరనిద్ర
నొందుచున్నాఁడేమి యాశ్చర్యమయ్యెది చెప్పఁగనుఁడు కలికాలాన నీవి
అపుల నలరెడు నాదనమట్లుగుట మూఁడునలుగేసెను. "మఱియు నిమాపిం
చి" క్షితిభృన్మౌళి ధృతపాదాంబుజుఁడు, నిరహంకారనగు రంగనాం
ద్రుమ దోషాభావంబున జూడంబడును. "శుభరంగ లక్ష్మీలాంగుఁడును
సుమధ్యాహ్వయన కారియునగు రంగవిభుండనిరంగ లక్ష్మీతాంగుఁడు
ను కుముదాహ్వయన కారియునగు విభుండగును. రంగేశసేవకుఁడు నా
ద్రకీతియగు. ఇదియు క్రమము వాసంగయని ప్రసిద్ధగనుట చిత్రము. ఈ
శ్రీరంగంబున జంద్రాభిఖ్య పుష్కరిణియుండుట యదృశ్యంబయ్యెడు ర
మానాథుండా విర్భవించు స్థలంబులలో మొదటిది రంగంబు. కావేరి విరజ
సర్వజగన్నియంతయు పాలకుండునగు నారాయణుండు నాథుండు.
ఇచ్చటనుండువాఁడు వైకుంఠంబ నేక్షించెడు. సాయంతనే దీప రక్షా
మాంగుఁడును తనోభంజకుఁడునగు శ్రీరంగచంద్రుఁడు శ్రీరంగంబునకు
నాథుండు. అయినను భ్రాంతులును శాంతాత్మభావాదులునగు పిశునులిం
దుందురు. కాన శ్రీమంతులు నిర్భయంబున నిందింపలేరు. కాంచన
సింధుమధ్య రుచిరుఁడును. నిష్కళంకసంపన్నగియు నిష్కల శ్రీసమధిష్ఠి
తోరస్థలుండునయ్యు పిశునకులుచుచు రంగనాయకుఁడు బహుప్రాకార
ములు కట్టించుకొని రంగనాథుఁడను పేరనే ప్రకటించుకొనుచు పండు
కొనియున్నాఁడు విశ్వాసనుపు నభుఁడా శ్రీమంతులకు హాని యేనాడును
గలుగదు. పిశునులకె కలుగును. పరద్రవ్య హరణంబున బుద్ధిజనించిన

పిశునుండు నశియించు, దీపభ్రాంతిం జనిన శలభంబు సులభంబున కాలి
పోడె. లోకంబున సమర్థుండగు పురుషుండు విముగ్ధుని వలననైనను ప్రా
ర్థింపబడును. గాధిరాజువలని భక్తితత్పరుండగు రామునివలన రంగాధి
రాజు పూజనందదె. కువస్తుత్యాగియు సువస్తు సంగ్రాహియునగు రా
ముడు కురంగరాజహర్తయై రంగరాజుం గొలిచె. లబ్ధసురనుతి ఘో
షుండును శత్రుస్వీకృత రోషుండును, నిహతవినత దోషుండును, దాస్యా
భిలాషుండును, సంపూర్ణతోషుండును నిర్మల పూర్ణమాధవళ వర్ణుం
డునగు శేషునియందు నిద్రించుచున్నావు పరమపురుషా.

శ్రీరంగచంద్ర నీసన్నిధిని భాషించుటకును భయపడుచున్నామే
లు: వ్యాకరణకర్తలు సూర్యచంద్రులు లక్ష్ములు వ్యాకరణభాష్యకర్త
శేషుడు. వేదమయుండు ద్విజరాజు గరుడుండు వాహనంబు నీకోడలు
భారతి. ఇట్టి నీగోష్ఠియందు కవి యెట్లుమాట్లాడగలుడు. కళ్యాణ గుణాగ
ణపీముండును, నీలమేఘశ్యామ ధాముండును నిరంతర స్తుతికృతసురరా
ముండును, పరిహృత భవధాముండును భాసితా కల్పహేముండునగు
రంగధాముండు మాకు శుభంబులిచ్చుగాక. జగదీశ్వరియు, నీలాబ్జంబు
లనిరసించు లోచనంబులు గలదియు, రూపంబు ధరించిన కాంతివలెను
న్నదియునగు శ్రీరంగనాయకికి నమస్కరించెద. తల్లీలక్ష్మి నీవుమో
హోన్మూలనంబునకు సిద్ధౌషధంబవు. సంసారులకు మోక్షమిచ్చు ని
శ్శ్రేణివి యరిషడ్వర్గంబు జయింప సిద్ధగుళికవు. చింతాతమంబునకు
చంద్రికవు. విద్యానిలయవు, విష్ణుహృదయంబున హేమమాలవు నాకు
కోరికలీయ పారిజాతలతికవు. బ్రహ్మానంద సింధువునకు తరంగమవును
మా. కాంతిని హరించువృత్తిగలదై యతిచంచలయగు కమలను అతి
ష్టురాయెడ ప్రేమగలదాని బుధుడు స్తుతించునే, యనికృశానుడనియె.
మొదల మణిమయశయ్యల బరుండియు తృణపర్ణశయ్యలనె గోరును,
క్షీరశాల్యన్నంబు దిన్నవాడుక దన్నంబుగోరును. అదియె యమృతము
గును, దుకూలంబులు గట్టినవాడు చింకిబొంత కాంక్షించును లక్ష్మికటా
క్షము దప్పవేని రక్షకుండు భిక్షుకుండగు దరిద్రుడు ధనికుని గృహ

ద్వారముచేరి వారింపబడును. అట్టివాని ద్వారంబున వారణంబు లుం
డును. భూమియందు శయనించిన యాదరిద్రునియందు భూమిదేవియునిం
చినది. దరిద్రునిభార్య యాహారము లేనిదై మెసలింప హారములుగలద
య్యె. ఇదంతయు లక్ష్మీకటాక్ష లేశఫలంబె. ఇట్టిలోక ప్రవృత్తి ని
మ్నోన్నతత్వంబులందుచుండు. ధనాఢ్యుడై యొప్పు మొఱగని బంధుల
జంపుట. పరస్త్రీలంగూడుట, పశువుల హింసించువారితోఁగూడి సం
తోషించుట, అయుక్తములు పరుషములగు పలుకులు పలుకుట, కొం
చెమన్నమె వండికొనుట, యిట్టికృత్యములు చేయు మనుష్యులయింట నీ
వున్నత్యమాడుచున్నావు నీవలననే వారట్టివారైరి. పరస్త్రీల జూడనివా
రింజూడవు. పరపీడజేయ జంకింపనివారు నీబంధులుకారు. కల్లలాడని
వాడు చుట్టంబుగాడు. పశుహింస సేయనివాడు నీకు నిష్టుడుగాడు దరి
ద్రులజూడవు. అట్లయిన సంసార నదినెట్లు దరిద్రులు దాటగలరు. సా
ధుజనుల కనుపయుక్తంబులై దుర్జనులయందుండు నీదురాభాస సంపద
లు భవతారణకారణయగు లక్ష్మీకటాక్ష విరహంబులేసుమీ. సుగుణ
హానియు లక్ష్మీకటాక్షముననే కలుగునని సురేంద్రుండు వచియించె. ఎ
వనిమొదల విష్ణువల్లభయగులక్ష్మి పరాఙ్ముఖియగునో వానిసద్గుణంబులు
మారును. క్షుద్రులకు నన్యాయమార్గంబున సంపాదింపబడిన విత్తం
బు లక్ష్మీకటాక్షమువలన వచ్చినదిగాదు. అదినరకానుభవంబు గలిగిం
చును. తమోగుణ ప్రధానంబగు కించిద్భాగ్యముచే తామే గొప్ప
వారమని గర్వించు దుర్జనులు పెద్దల నవమానింపుచు దుష్బుద్ధులై ధర్మ
మునందసూయాగ్రస్తులై విటులై యుండు నల్పులు అత్యల్పకాలంబున
నె తమప్రాణంబుల గోల్పోయి కటకటా నరకలోకంబునొంది కల్పప
ర్యంతంబు నరకకూపంబునంబడి దుఃఖింతురే. సజ్జనులకు సంపదలుండవ
నియంటివది యజ్ఞానమూలంబు వినుము నిరంతర భగవద్భక్తివలన ముక్తిసం
పదగలుగును. అదిగలుగుటకు శ్రీలక్ష్మియొక్క తమోవికారభంజకము
లును సుధాధారా సమానములునగు కటాక్ష వీక్షణములు సజ్జనుల
కాధారములు. అట్లుకదా. సంపదలు సంభోగారంభంబున మదంబుపొ

స్నింభుజంగములచే బరిరంభితులైన కాంతల హారసూత్రంబులు శిథిలంబు లగునట్లు స్థిరంబులుగావు. అట్టిసంపదలకు స్వర్గభోగంబులె తుచ్ఛంబులను సాధువు లిచ్ఛగింపరు. వారికి స్థిరంబున మితంబునగు మోక్షసామ్రాజ్యంబు కలుగును. లక్ష్మీకటాక్షప్రసారం బెంత మహిమగలది. ఎంతయుల్పమైనను లక్ష్మీకటాక్ష ప్రసారణంబున బ్రసరణ తారతమ్యంబున నరపతియు సురపతియు, పశుపతియు, ప్రజాపతియు నగునుగదా. కృశానువు లక్ష్మీకటాక్షాతిశయమే విభవాతిశయమునకు హేతువుగాదు. కటాక్షలేశమే సంపద నెక్కువిచ్చును వినుము. లక్ష్మియొక్క యుత్కృష్టకరుణా కటాక్షప్రసాదమున నేనరునికి గజాందోళికాశ్వముఖ్య వాహనంబులు గలుగును. లక్ష్మీకటాక్షము లెక్కనగునేని, మేఘము, వృషభము పక్షియు వాహనములగును. ధనంబున మదంబున స్త్రీలోలత్వంబును దాననరకంబులు గలుగునుగాన సజ్జనులు సంపద నపేక్షింపక నిలింపపతినుతయగులక్ష్మిని పరమమగునవని యందు వినుతింతురు. అని యంజలించి ధ్యానించి తల్లీ యెనిమిది నేత్రములుగల బ్రహ్మయు మూడునేత్రములుగల రుద్రుండును, సహస్రనయనుండగు నాఖండలుండును. ఆరునేత్రములుగల కుమారుండును ప్రాతఃకాలమందు వికసించిన పద్మసమూహంబునకు ముష్టాముష్టి యుద్ధంబు గల్పించు భవదీయనయనద్వయంబు దృష్టినెక్షణమైన గోరెదరోహో. అనిదృష్టి కేరొక్కది క్కని గుడించి సంతోషించి, ఉగ్రులగురిపుల నిగ్రహించువాడును శక్రపరాక్రమ మదహంతయు నగు గురుడిదయతో గూడిన యాదరణామాకుపూర్ణమై యుండుగాక. కృశానువు "అతిమర్యాదుడగు సుపర్ణునేమి వర్ణించెదు అధిగత నిగమాంగుడును, ద్విజరాజును, అచ్యుతు మోయువాడైనను గరుడుండు భిల్లపల్లి మ్రింగినాడు. విశ్వావసువు. గరుడుడు భిల్లపల్లి దినుటవలన శిష్టరక్షణదుష్ట, శిక్షణంబును అందునబట్టి సదసద్వివేచనా సామర్థ్యంబును బయలుపడియె. అతిస్తోత్రంబు దూషించెదేల ననుసుపర్ణుండు భిల్లపల్లి కనుమ్రింగుచో దనకంఠంబున దగుల్కొన్న విప్రరమానాథభక్తుం గ్రక్కె. ఇశాసుగంధను నాపెప్రి

ము కిరాతులతో గలిసియుండెడుగాన కలంకంబున కన్కనదియె. శ్రీవ్యా
ఘ్రాణంబుగాఖ్యాన మింగములయనదయ్యె. ఏమిచారి మాంసతిత్రిరాజు స్వేచ్ఛ
చే విహరించుచున్నప్పుడును స్వామికైంకర్యము విచ్ఛిన్నమైయుండు. గరు
డుండు నిజపక్షజనిత వాతంబునకేగి నరిజంబున నదిణపేరితవారి రథ
నిమిండ లాంఛనద్వాతి గదుగు విష్ణువును సన్మార్గంబునుగప్పు తద్వాతనే
గంబున సంబుధికల్లోలంబు నొండించి తత్తరంగ ఫేన ఖండంబులను కు
సుమంబులం బూజించు శివునిం బూజించునప్పుడు నేననేనయని సంభ్ర
మించు దేవతలకు శివుని భూషణంబులగు పన్నగంబులచే భయంబును
బులకలును గలిగి వగలించుచుండు నీగరుడుండు గనుకనే నిత్యస్థైర్యంబుగ
లుగు. అట్టి వేదమయుండును. బంగారునంటి వర్ణంబుగలవాడు నగుసుప
ర్ణుండు నరకంబు ఛేదించి రక్షించుగాక. అంగీకృత శాఖుడును సుప్రసి
ద్ధుడు, సుస్నాతుడునైన గరుడంబున సుస్నవాడు తగునది. పినకైక విధే
యుడగు నీతడు చిత్రము మధువిరోధివలన నామోదము నందుచున్నా
డు. అనిపట్టణమెల్ల వీక్షించి యంజలిబద్ధుండై శ్రీరంగస్థల నిత్యవాసు
లును, సంసారభయ విరహితులును శిష్యులకు పరమార్థోపదేశంబుచేసి
జ్ఞానంబు గలిగించువారునునగు విష్ణుదాసులకు నమస్కృతి కృశానువు
నీపట్టణవాసులకు నమస్కరింపకుము. అనేక గుణగణాలంకరిష్ణులగు
హరిదాసు లీపురంబున గలవారు అన్నవిక్రేతలై యుందురు. శ్రీరం
గేశునకు నివేదించిన యన్నంబుద్వార స్థితులగు నింద్రాది దేవతలకు
బలియిడుదురు. ఆదిహవియనంబరగు అఘహరంబగు దానిని వీరమ్మె
దరు. వీరికి శ్రీదయితుండు వైకుంఠమిచ్చునె ధనాశాపిశునులగు వీరలు
జ్ఞానశూన్యులై మూఢులై నిశ్చయంబుగ పరమపదమ్ము నమ్మజాలు
దురో గవ్వకైన విశ్వాసముపు మందమతీ యిట్లనకుమనకు ముకుంద
పాదారవింద వందనాభినందితులగు జనులకు నెట్టిపాపంబులైన నశింప
వె. దివ్యౌషధంబు సేవించు రోగులకు నపథ్యంబుపద్రవంబు చేయునె.
ట్లు. పురమంతయు నిరీక్షించి శ్లాఘించి శైవస్థలంబులందేని విష్ణుస్థలం
బులందేని రంగముకంటె సప్తప్రాకారముల గలిగిన స్థలంబెందును

చూడంబడునె. కృశానువు నయస్య యిట్లనకు. ఈరంగపురంబునకు సమీపంబున నె మరుద్వృధాతీరంబున సప్తప్రాకార వేష్టితంబగు శై నస్థలంబు చూచుచున్నావుగదా. విశ్వావసుండు నవ్వి సత్యము జంబూధ రప్రాకార సంవృతమని సప్తశబ్దశ్లేషచే రంగము ధర్మ్యము సమర్థింపఁ బడినది. సంతుష్టుండగు దర్పకగర్వ పరిహారకరణ లోచనవహ్ని సంప న్నుం లాటాయుణ్యుండును ఫణిగణ భూషణాభీషణుండును కబళిత గర ళుండునై వెండికొండనుండు మృడుండు శంఖపర్వంబుల నాకొలకు కా వేరీతీరజంబు కేశ్వరంబున నెల్లపుడు విహరించును. కృశానువు చెలీ యిచట విశ్వవిలక్షణరీతి కనుపట్టుచు నుండదగదు. చూడు నదీజలము ల స్నానమాడినవారు తాపంబు విడుచుట సాజము అట్లుగాదు. కావేరి శంఖరాభిషేకంబునం దాపంబులిడుచున్నది. విశ్వావసువు ఏల, ఏల యీలాగు కృశానువు యమునా గంగా సంగంబునకుం గావేరి యక్క ట యసహ్యత్వాపమై గంగాధరు తనజలంబుల నభిషేకించి తాపంబు వాపె. విశ్వావసువు ఇట్టిదూషణంబు గుణగ్రహణ నిపుణుల కభిమత మెయని యన్యదిశకు విమానంబు నరిగించి, యానందంబున పుణ్యంబు లగు శైవవైష్ణవ క్షేత్రశోభితంబులును, మందపవమాన చలితప్రవా ళ సహకారవనంబులునగు చోళభూములివివిలసిలుచున్నవి. చక్కన ది లకించి నాగవల్లీమ తల్లికలచే నాలింగితంబులై కామినీపరిరబ్ధులైన కా ముకులంబోలె క్రముకంబు లొప్పుచున్నవి. ఇదిగో చూడుమోయి ఇ దిగోచూడు మహాహా కావేరీతీరంబునంబుట్టియభ్రంకషంబులై పెరిగి సూర్యమండలాంతర్వర్తియగు శ్రీమన్నారాయణునకు నూతనోపహార మర్పింప బోవుచున్నవో యననొప్పు నారికడంబులం జూడుము. కృ శానువు నాయభిప్రాయంబు వినుము. చలించెడు విశాలపత్రంబులును గొప్ప కాయలును, వాయువుచే రేగెడు ధూళిచే గప్పబడినవియునై మి క్కిలి యున్నతంబులై యున్న నారికేళవృక్షంబులు, దీర్ఘంబులు ప్రకా శంబులునగు జడలనుదాల్చి గుడిగుడి (హుక్కా) గలవారును, భస్మలి ప్తశరీరులును దిగంబరులునగు గోసాయిలంబోలె నొప్పెడి విశ్వావసుం

పునస్వసాయుః విష్కాగ్రార్ద్ర పద్మిన్యాకర్ష సముచిత గంధప్రసవులు
ను. అవనూగారిశుగయోగ సంప్రాప్త ధికరేణు సంపర్కలును పున్నా
గులం గనుంగొనుము. ఈజనపదంబుల యాభిజాతతామహాత్మ్యతం జూ
డుము. ఈచోళదేశంబున ద్విజులు జ్యోతిష్టోమాతిరాత్ర పౌండరీకవా
జపేయంబులు నిత్యంబును చేయుచుందురు. శాస్త్రోపధులును నిర్మ
హృదయులును, స్మృతాన్నహోత్రులును, విదోషులును, వేదైకధనులు
నై పండితశ్రేష్ఠులు పుణ్యశీలురునైన సజ్జనులు జగంబు పావనంబుచే
యుదురు చూడుము. కృశానువు పరద్దేశవిషయంబు మాటిమాటికి
స్తుతింపదగినదే, ఈవిషయంబున వసించు బ్రాహ్మణులు యథాకాలం
బున కావేరినదిం గ్రుంకులిడి సంధ్యాకృత్యంబుదీర్చి హోమంబులు గా
వించి యజ్ఞంబులుచేసి శాస్త్రంబులుదీర్చి పంచదేవతల నర్చించి యతి
థులం బూజింపుచుందురు. కాని యిష్యసితాన్నభోక్తలై దోషంబునొం
దరుపురా. మరియు నిరూపించి విస్మయంబున ఇద్దేశంబున వాసంబుచే
యు వింతులకు సిగ్గు కలుగకుండుట కష్టంబు గలిగెడు బహుకాలముగ
చోళవనితలు స్వైరిణ్యంబుగలిగి యునతులైనను రవికల విడిచి పతిరం
తురు. విరుద్ధమయ్యెడిని చోళమహిళలు, కమలనేత్రిలు గజకుంభంబు
లంబోలు పయోధరంబుల గప్పరు. లజ్జమనంబుల దలంపరక్కటా విరు
ద్ధముగాదె కులకాంతలకిది మరియు చోళాంగనలు నవాశంబున గృ
హబహిర్భాగంబున గుంపులుగూడి నిశ్శంకంబుగ కామగాథలు చెప్పు
కొనుచు కఠిన స్తన దర్శనంబునని రసరాశియగు మునినైనను మోసపు
చ్చుదురు. నీళ్ళబిందెల మోతచే మూపులు కాయలు గాచినవి. పద
ములు గోమయమలినములైనవి. గటికకోతచే చేతులు బిరుసుపాటిన
వి. ఎండుకట్టెలు లేక మండనిపొయ్యి దండగూర్చుండి వండుటచే క
న్నులు నీళ్ళుగార్చుచుండె. దరిద్రపుకోడలై యుండుటట్లు కష్టముగదా
తలవెండ్రుకలకు చమురురాయరు, కన్నుల కాటుకలిడరు. ముఖముల
తాంబూలరసముద్దోపదు పయోధరంబుల జందనములందరు. చిన్నసగ
గిలెన నోడలపెట్టరు. మంచివలువలు గట్టరు. పూలు ముడవరు పీద

లయింటికో చంద్రుడు పాపముహారకుడు. విశ్వావసువు వయస్యా చోళ
మండల జనుల దూషకుడు. జలంబులచే స్నాతవస్త్రులు పరిశుద్ధంబు
లగు అట్టి జలంబులందు భగవన్నివేదితంబగు పదార్థంబుంచి రక్షింతురు
రాత్రి యట్లు రక్షించిన హవిష్యంబు భక్షణార్హంబు. అదిపర్యుషితం
బందువేని, యాజ్య యుక్తంబుగ నైన తైలయుక్తంబుగ నైన జేసి భుజిం
పంజను నిషేధంబుంబోలె విధికిని శాస్త్రముగలదు. పాతివ్రత్యముగలి
గి సదాచారంబు నాశ్రయించి నిర్మల చిత్తలగు చోళస్త్రీల కుచాచ్ఛా
దనంబు లేమిం జేసి దోసంబేమి సురతోపభోగ్యంబులగు సంగంబుల
ప్రకాశంబున దోషంబందువేని యుధరంబున కెచటనైన కన్పట్టగలదె.
పార్శ్వంబునలోకించి శ్లాఘించి, ఈదేశంబు భాగ్యవంతం బింతింతయె.
సకలదేవతా సార్వభౌముండును, సర్వాంతర్యామియునగు విష్ణుని, దు
రితంబుల డంచెడు కుంభఘోణంబున జగన్మంగళప్రదుడై మల్లికాపుం
జసదృశంబగు శేషశయ్యపై యోగనిద్రాసక్తి బరుండు వానిని నగర
జనులు దర్శింతురు. నాగరికజనంబులం జూచి శిరఃకంపంబు సేసి కుంభ
ఘోణంబునన్న కుంభినీసురలు కావేరీ జలంబుల స్నాతులై శుచులై
జపాది నిత్యకర్మలాచరించి హవిస్సు హోమంబు గావించి వేదంబు పఠి
యించి భవభంజనుండగు కంజనేత్రునకు మ్రొక్కి వినుతించి భక్తులై
భజించి యిట్లు కాలంబు గడుపుదురు. యమునా తీరంబున గోపికలం
గూడి నికుంజంబుల విహరించి గోపాలుండని ప్రసిద్ధికెక్కిన యనంతమ
హిమగల భగవంతుడు డకంపకారుణ్యండై చంపకారణ్యంబున భాసిల్లుచు
న్నవాడు. ఇచట శ్రీరాజ గోపాలపదకమలాశ్రయులిట్టులను సంధింతు
రు. కోపముగలిగి పరుషభాషణంబుల సద్ధ్జనంబుల గాసింబెట్టెడు రా
జాధముల దలపనేల తాపత్రయాపిష్టులగు జనులు తన్నొక్క శరణం
బు నొందరేని వాని తనవానిగా రక్షించెదనని ప్రతినచేసిన మాయా
గోపాలుని పాదంబు వాడం గొలువుడు. కృశానువు ఇచ్చట విరుద్ధమే
గలదు. సుమనస్సీషణంబు లన్యాస్వపాదుండై మధుహారియై ముకారా
తిన్వారేభ్యాడౌనను చంపకారణ్య మాశ్రయించినాడు చిత్రమియ్యె.

విశ్వావసువు! విరోధులకైనను సహవాసస్థాన సంపాదకుండగును దే
వుండనగు వాసుదేవునెడల విరోధకథాప్రసంగమేల. తేజస్వులును బ
ప్పనంతులునైన సూర్యచంద్రులు నేత్రంబులై యుండియు తేజస్వులును
ముదితులునైన శయ్యావాహనరూపంబుల శేషశేషాశనులును శ్రీరాజ
గోపాలుంగొలువరే. ఇచట లేశమాత్రంబయిన విరోధంబుగలదె. అం
తట సహకారతరువులుంగలిగి యున్నశంబులగు నారికేళవృక్షంబులచే
రమ్యంబులై యందుచే రవికిరణప్రసారణంబున కనువుగాక యొప్పుచు
దురితహరంబులైయొప్పు ద్రోళమండల దివ్యస్థానంబులకిదె నమస్కరించె
ద. కృశానువు ఈదేశలకాది దేవాలయోపజీవులం జూడదురాచారులు
వీరలకు నమస్కరింప నాకుమనసొప్పదు. వారనారీపయోధరంబుల మ
ర్దించుకరంబుల నర్ఘ్యాదులర్పింతురు. తత్తాంబూల రసవాసనలుగల ము
ఖంబుల మంత్రంబులుచ్చరింతురు. పాపంబునకు వెరవక దేవద్రవ్యం
బు హరింతురట్టి యర్చకులచే నర్పింపంబడు నీయర్చావిగ్రహంబులయం
దా యాదేవతలెట్లు సాన్నిధ్యంబుజేయుదురు. కటకటా పాచకులు సం
ధ్యాదికర్మలెట్టివోయెఱుగరు. వేదాక్షరమెన్నడు నెఱుగరు. పణ్యా
పభూకథలు తెలియుదురు. ధూర్తవచనంబు లాదరింతురు. అన్నంబు
దొంగిలుదురు. దుష్కులంబులబుట్టిన వీరిచే పాకంబుచేయబడిన పదా
ర్థంబులు దేవుండంగీకరించుచున్నాడోహో అనివిమర్శించి యేమివింత
య్యెడు కలిమహిమవలన నఖిలజనులకు వివేకము నశింపుచున్నది. ఇం
డ్లకడ శుద్ధంబులై సిద్ధపఱుపబడి హరికర్పింపబడినయన్నాదులం బెద్దలంగీ
కరింపరు. వారిత్ర్యులువండినవియు నందఱు చూచినవియు దురాచారు
లుతెచ్చినవినగు నన్నాదులు దేవాలయంబులం బెద్దలుగూడ నిరభ్యంత
రంబుగ భుజింతురు. విశ్వావసువు. ఈదివ్యక్షేత్రమాహాత్మ్యం బెఱింగిన
మాబోంట్లకు నీవ్యపాదూషణంబు రుచింపదు. ప్రభాతంబున సుస్నా
తులై శుచులై పవిత్రరూపులై తత్తన్మతగ్రంథంబు లభ్యసించి కలుషం
బులడంచి యర్చకులపవిత్రులై విధ్యుక్తంబుగ భగవంతుని కన్నాద్యు
లు నివేదింతురు. అదిలోకపరిత్రాణంబు నీదూషణ మంగీకరించినను నో

క్కటి చెప్పెదనువినుము. ఇక్కడనుండు నర్చకాదులుశుచులై యుండి
నశుచులైయుండి, భక్తిచే నొండెలేకయుండి, విధివంతంబుగనొండి,
కాకయుండి ప్రతిదినము భగవంతునర్చింతురు. ఈదేవుల దేవతలు న
ర్చింపుచుందురు కావున నాస్తికులకు దేవుడని జ్ఞానముగలదు. కొంద
ఱు భగవదపచారభీతులయ్యు, గొందఱు రాజదండనభీతులయ్యు, పాచ
కులు శుచిత్వముతోగూడి యేభగవన్నివేద్య పదార్థంబులం బక్వంబు
గావింతురు. అట్టి పక్వపదార్థంబు స్వామిసన్నిధినుంతురత డదిప్రీతుం
డై యారగించుచుండు భగవత్ప్రసాదంబు పాపహారంబని భుజింతురు.
అట్టివారు పుణ్యాత్ములు భగవదాలయుని వేదితాన్నంబునకును తదితర
స్థల సిద్ధాన్నంబునకునుగల భేదంబనుభవ సిద్ధంబువినుము. బహువ్యంజ
నంబులతోడను, బహురసములతోడంగూడి రుచిగలిగి శుచిత్వంబున గ
ల్పింపంబడిన యన్నాద్యంబు శిష్టులయిండ్లయందైనను బెద్దలుగొన నొ
ల్లరు. ఇట్లనేకవ్యంజనంబులు పలురసంబులు లేకున్నను దేవాలయసం
బంధియగు నన్నంబు భోగ్యత్వంబుగలిగి యఘహారంబై యుండు. దే
వాలయసంబంధి పరిచారకాదులు దురాచారులైనను సదాచారులైన
ను స్వామిపరిగృహీతత్వముంబట్టి పూజ్యులెయగుదురు. రాజాశ్రియ గౌ
రవంబున గుబ్జక్లీబాదులు పూజ్యులైరికదా. అని యెదుట గనుంగొని
యంజలిగావించి హార్దంబున పాతకుల రక్షింపను, అమస్సముద్రంబు న
శింపజేయను. లంకజేరను, రావణాదుల జయింపను, సీతను దోడితేర
ను కీర్తివృద్ధినొందింపను సుఖము గలుగుటకును శ్రీరామచంద్రుడు ని
ర్మించిన సేతువునకు వందనంబాచరించెద. కఠినంబులగు నలసేతుశై
లంబులకు సంబంధిజనుల నెంతప్రీతియయ్యెడు. ఇదివింతయయ్యె లంకా
పురంబున శక్తిముఖుండు నిరోధించియుంచిన భూమిసుతను భూమీ
శుం జేర్ప తాము భూమీధ్రంబులగుట సముద్రంబున నలునిచే నిల్ప
బడిన శైలంబులు దేలుచున్నవి. నలునిచే సేతువుకై సముద్రంబున వే
యంబడిన భూధరంబులు దేలుచు తరంగ వేగంబుననంటిన ఫేనంబుగలి
గి మందరగిరి సుధారాశిలో మునిగిపోయెనే యనినగియెడు, లంకాపు

రాక్షసనాధుండగు రావణు సంబంధదోషంబున నంబుధినాధుండు సపక్ష భూభృన్నిబిడాంతరుడయ్యు విపక్షభూభృత్తులచే బంధనంబు నొందినా డు. కష్టమేకుద్ధులై సంశ్రితధర్మసేతువులై వర్షాతపంబులకోర్చి సము ద్రజలంబులోమునింగి యీభూభృత్తులు ఘోరతపంబుచేయుచున్నారు. తీర్థాతన్వాతుగంబుల లావణ్యంబు నొంది నిత్యము నృత్యంబాడుచునుం డు లీచీచపలలంజూచియు పీరుచలనంబు నొందరు అని క్షణమాత్రం బుధ్యానింపుచు నంజలిబంధించి మహాగర్వియయ్యు నెవ్వనికివెరచి మ హాశిలాబద్ధసేతుండయ్యెనట్టి శ్రీరామచంద్రాలోకంబుల పాపంబులు పో గొట్టి రక్షించుస్వామీ నీకోపంబునకొక నమస్కారము. కృశానువా క్షేపించి శ్రీరాముడు తనరోషంబునకు వెరచిన సముద్రుని దుర్భరశై లంబులచే బంధించి వానరులను దాటించినాడు సేతువుగట్టి శ్రమనొం దనేల సాగరజలంబులం గపులనడిపింప లేకపోయెనా. విశ్వావసుడు నే ను జెప్పినాను నీవుతిన్నగా వినలేదు మరల జెప్పెదను. చక్కగావిను, వానరులు సముద్రము దాటగలరు.

అదినెపంబుగ మానవులు పాపరాశిందాటుటకు శ్రీరఘువీరుం డు సముద్రంబున సేతువు గట్టించినాడు. మఱియు నిరూపించి ఇది సము ద్రంబుగాదు. నభంబు ఇదిఫేనంబుగాదు. స్థూలతారకావర్గంబు, ఇది సేతువుగాదు రాక్షసులకును మనుష్యకలుషంబులకును ధూమకేతువు. నలుడు నిర్మించిన సేతువునందలి పర్వతంబులంజూచి గజంబుల నిభ్రమిం చి మొసళ్ళుకోఱలచే రాలంగొఱికి నొప్పియెత్తివచ్చిన దారినేపరుగు లి డుచున్నవి గండుజలచరంబుల చేష్టలు. డిండీరఖండ సంపర్కంబునం బాండురంబై నిడివియు వెడలుపుగలిగి రాముని సేతువు సముద్రుని కు త్తరీయంబై యొప్పుచున్నది. చిరకాలంబుగ భూమిమోయుటచే నలసి శేషుండు తద్భరంబు దిక్కరులపై బెట్టిశ్రమాపనోదనార్థంబు సేతు రూపంబున శీతలసముద్రజలంబుల పరుండియుండెనా. అని శ్లాఘించితో ల్లిపాపదశకభంజన సాధనంబుసేతువు పంచపాతక భంజనంబు చేయ జాలదె. అనిమోదంబున వెనుకకు మరలి నొండొకడెన బలికించి తీర్థం

బులు హాపణంబున నొప్పు మహాద్రి సంఘంబులంగలిగి ముల్లోకంబులం బ్రసిద్ధయై సముద్రగామినియై తామ్రపర్ణి యనునీనది జనులభవదావానలతాపంబాఱ్చుచు నొప్పెడు. అట్టితామ్రపర్ణీతీరంబున ధృఢవ్రతుడువకుళాభరణుడు నోవకుళ మాల్యామోదంబునకు మోదంబున నేగెడు తుమ్మెదల ఝుంకారంబునకు ద్విగుణంబగుద్రవిడ ప్రబంధానుసంధాన ధ్యానంబుగలిగి వైరాగ్యనిధులైషడ్గుణ పరిపూర్ణుండగు శ్రీమన్నారాయణుభక్తింగొలిచెడు వైష్ణవులచే వెలుగొందెడు కురుకాపురి. పరమహితంబగు ద్రావిడవేదంబును నాలుగువేదంబుల సారంబును నాలుగు భాగంబులుగ మాకుబ్రసాదించిన యుపకారియగు శఠకోపమహాయోగికి నమస్కరించెదము మామకతపఃఫలంబై యవతరించిన శఠారి యనుయోగి పద్మాసనంబునంగలిగి కల్పితప్రపంచకంబుం దిరస్కరింపుచు నింపుగనున్న చింతావృక్షంబుంగొని యాడెదము.

ఏతరుమూలంబున నాశ్రితుల కమృతఫలంబులు గలుగుచుండెనట్టి తింత్రిణీతరుమూలంబున నాశ్రయించి భక్తులకు ననేకశాఖలుగల ద్రావిడవేదంబ నుగ్రహించెడి శఠజిద్యోగి విరాజిల్లుచుండె. హరియె శఠారియై యవతరించె. కావున శఠజిద్యోగిని శరణంబందెదము. ముముక్షువులతనిం ధ్యానింపందగు. అతని దివ్యప్రబంధంబె గానంబుసేయందగు. ఎవ్వనిదివ్యద్రావిడ ప్రబంధంబులుంబాడి మనుష్యులు దేహంబులువిడిచి యుత్తమపదంబున, అహమన్నాదఅహమన్నాదో. యనిప్రసిద్ధిగాంతురట్టి వకుళమాలాధరయోగికి వందనంబు. పాపంబులంబాపి వేదాంతార్థంబుదెలిపిరమానాథునవశంబుచేసిన శఠవైరిగాథలకును ధయుసాటియగునె. అనిజనులనుద్దేశించి ఓజనులారా మీరాయుదరపోషణార్థమైకఠినులును శఠులునగు నృపాలకుల స్తుతింపకుడు గాఢతమంబగు సంసారకూపంబునంబడి పొరలకుడు. అనాయాసముక్తిదంబులగు శఠారాతిసూక్తులంబఠింపుడు. అనికృశానుంజూచి, ఓయివిమలమతీ నీకుమేలుచేకురు కురుకాపురి క్షాపురముగాగల శఠకోపికోపికతో నతిచేయుము. షడ్రసభరితీయంబులగు వకుళాభరణీయంబులగు ద్రావిడవేదంబులం వై

ష్ణవాలయంబుల ద్వారస్వరంబుల గతిఁజూచుపుణ్యులు లోకంబులం బావ
నంబునొందింతురు. వైరాగ్యంబునకు నెలవు. భక్తికిరంగస్థలంబు, ము
క్తికినిచ్చిన,పుణ్యాశ్రమక్షేత్రస్థలంబు, శరణాగతికుద్యానభూమి, యుపా
రుషేయంబగు వేదంబునకు ప్రియసఖి, చిదంబరక్షేత్రంబు నైవకుళ
యోగినిగమంబు నెగడుచున్నది.

“అని యంతటంగలయంగనుంగొని కృశానునుద్దేశించి” తత్వ
మెఱుంగంగోరి యుపనిషద్రహస్యంబులగు ద్రావిడవేదంబులం బఠయిం
చి కురుకాపురింగాపురముండు శ్రీవైష్ణవసజ్జన బృందంబునకుం బల్కురు
గేల్మోడ్పుము. కృశానువు సత్యమైన సతతశ్రుతిస్మృతులు కొన్నియుచ
ట వాడుట కలదట. దానమూనసీయగాదనితలచెద. ఏమన్న వేదోక్త
మార్గంబతిక్రమించి యిచటియతులు వర్తింతురెట్లన్న త్రిషవణస్నానం
బులేదు. కమండలువుదాల్పరు. చాతుర్మాస్యవ్రతాదులు లేవు. బిక్షా
టనంబులేదు కామంబులువర్జింపరు. ఉపనిషత్తులుపఠింపరు. వీరెట్టియతు
లవుదురు.మఱియుసర్వసంగంబుపరిత్యజించిన న్యాసియయ్యుభగవత్కైంక
ర్యమని పేరుపెట్టుకొని యాశాబద్ధుడయి రాజులనాశ్రయించి పురంబు
లుచొచ్చి యర్థంబార్జించు మదంబునందకమ్మగనెల్ల పదార్థంబులు
తిను. రామరామ యిట్టియతిచేష్టలకెవ్వడు సహింపగలడు. వేయేల క
లియుగములో గృహస్థులైన వైష్ణవులకు యతులైన వైష్ణవులు నమ
స్కరింతురు. ఇదెక్కడివిపరీతము. మఱియు (సాతానికి) విష్ణుభక్తుం
డగు శూద్రునికి వైష్ణవుడగు బ్రాహ్మణుడు నమస్కరించు. వీడు
మూఢుండుగాడె. ఈక్రమంబక్రమంబు. ఇట్లుకురుకాపురిలో జరుగుట
మనంబునఱకుటగాదె. విశ్వావసువు. సఖా యిట్లనకుము. ఈయతుల
లోగొందఱు స్నానసంధ్యాదివిధులు విడుతురు చేయుదురు. భిక్షాచర్య
చేయుదురు. విడుతురు. శ్రీహరిచరణసరసీరుహకింకరతారతులు గావు
న నౌర వారికెట్లునిర్మలహృదయులకు పాపప్రసక్తి. ఫణివర్య పర్యంక
కైంకర్యార్థంబు యతులు పర్యటనంబుచేయుట నుచితమంటివది దూ
రాలోచనలేకచెప్పితివి. పంకజనయన కైంకర్యార్థంబు రాజధానికిం

బోవు యతులు స్వార్థంబుధనాశచేఁబోరు కావున ధన్యులెసుమ్ము. ఇట్లు హూహూ దేయుపిదులుదాహరింతురుగాదె. స్త్రీలవివాహమాడుటసంభోగమునకాకాదు. సంతతికొఱకు యజ్ఞంబొనర్చుట ఖ్యాతికాకాదు. స్వర్గమునకు. పాకంబుచేయుట తనకొఱకా, కాదతిథిపూజకు ధనమార్జించుట యపాత్రులకిచ్చుటకా కాదు. ధర్మముకొఱకునధ్యయనంబుప్రతిగ్రహంబుకొఱకాకాదు. బ్రహ్మప్రాప్తికొఱకువాదమునకా శాస్త్రాభ్యాసముకాదు. జ్ఞానముకొఱకు కావున వాసుదేవసేవయునట్టిది. ఇహలుపాపియయ్యుభగవద్భక్తిహృద్యుఁడగునేని పూరుషునిసజ్జనులు పూజింతురు. సర్పంబులుచుట్టుకొన్నను తీక్ష్ణకంటకంబులుగలదై నంబరిమళముగలపూలుగలకేతకి భాగ్యభాగులకు పూజార్హంగాదె. అని వేఱొక్కదిక్కుదృక్కునిగుడించి యంజలించి వేదోక్తకర్మంబు లాచరించి వేదంబులకుసార్థక్యంబుగల్పించి, యనేకశ్రుతులను శిష్యులకుంజెప్పి ఖ్యాతులైన చోళపాండ్యదేశంబులందుండు పండితులారా మీకుదండంబు. కృశానువు? ఈమహ్యామరులందఱు మిథ్యావాదులే. వీరికినమస్కరింప నామతంబుగాదు. వీరలుప్రత్యక్షప్రమాణసిద్ధంబగు జగత్తు మిథ్యయందురు. అప్రత్యక్షంబగు బ్రహ్మంబునంగీకరింతురు. ఈయద్వైతులు మాయావాదులయి యశేషప్రపంచంబు మిథ్యయందురు. నిర్విశేషచిన్మాత్రంబగు బ్రహ్మంబు సర్వప్రమాణంబుల నతిక్రమించి నిర్గుణంబని వచింతురు. వింతయయ్యెడు బ్రహ్మబంధువులగు వీరుపరబ్రహ్మద్రోహులయిరి. బ్రహ్మంబు సర్వజ్ఞత్వంబుగలది హేయగుణరహితంబైనది. సంసారదుఃఖనివర్తకంబు వేదాంతశ్రుతంబు. అజ్ఞంబు సంసారఫలభోక్తృత్వంబుగలది. సంసారతాపియనిచెప్పదురు.సగుణంబగు బ్రహ్మంబు నిత్యంబునాశ్రయంబుననియుపనిషత్తులుపల్కుచుండ వేదాంతంబులంబాటింపక కర్మకాండంబు నిరసించి కుమతులు జగంబుమిథ్యయని బ్రహ్మంబుమాత్రముండునని చెప్పదురు వీరలు వేదంబులేగాదు వ్యాసునికిద్రోహులై. వ్యాసులు బ్రహ్మజ్ఞానంబుకొఱకు శాస్త్రంబునిర్మించె. బ్రహ్మంబు వాఙ్మనోగోచరంబని వాదించువార యోగ్యత్వము నాపాదించిరి. విరుద్ధబుద్ధులగు ఈ

మాయావాదులు భగవద్గుణాదులెఱుంగనేరక విపరీతమార్గమునే చెప్పె
దరు. వీరుమఱియు సర్వజ్ఞునజ్ఞుడనియు సర్వశబ్దవాచ్యునవాచ్యుడనియు
కళ్యాణగుణునిర్గుణుడనియు, వేదవేద్యునవేద్యుడనియు పల్కుదురు. స
మస్తపాపరాశివ్యసనాకులులును, కించిదజ్ఞులునునగు జీవులకును అపరి
చ్ఛిన్నుడును, నిత్యానందుండును నగు భగవంతునికిని భేదంబులేదందు
రు. వీరుమదగజంబునకును దోమపిల్లకును భేదములేదనరాదా?
దృశ్యంమిథ్య, కర్త మిథ్య. మిథ్య మిథ్య, కావున సర్వంబుమిథ్యయె.
అట్లని యధిష్ఠానంబగు బ్రహ్మంబు నేలమిథ్యకాకూడదు. విశ్వావసువు
వయస్యా యిట్లు విప్రులందూషింపకుము. వంశపరంపరగా కులాచారంబు
దప్పక జగన్మిథ్యావాదంబుచేయు నద్వైతమతంబు విడువక వేదాభ్యస
నంబుజేయుచు నాస్తిక్యబుద్ధితో కర్మంబునొనర్చుచున్నాడు నద్వైతుల
తోతులగలమతస్థులేరిచెప్ప, స్మృత్యుక్తవిధిననుష్ఠాతలగు నీస్మార్తు
లు, వేదములు చదువుదురు మంత్రంబులు జపింతురు. యజ్ఞంబులుచే
యుదురు. దానందులిత్తురు. శ్రాద్ధంబులు జరుపుదురు. కావున వీరువే
దంబు ప్రమాణంబని యొప్పికొనిరి. కృశానువు? అంతట గలయంగ
నుంగొని యీ దేశంబులు నిస్తులంబులయ్యు శైవభూయిష్ఠంబులగుట
శ్లాఘార్హంబులుగావు. వీరుతత్పదార్థంబు యథావస్థితి నెఱుంగనేరక
మోహముపడుచుండిరి మహాగుణనిధియు, పరమపురుషుడును, నిత్యశ్రీ
త్యాశ్రయుడును, పీతాతంకుండునగు విష్ణువుండ శూలోపేతుండును,
మనోభవదాహకుండును నగు పశుపతిని బూజ్యుడని శైవులందురు. సూ
ర్యునివలన నారోగ్యమును, అగ్నివలనసిరియును. శివునివలన జ్ఞానంబును
ముకుందునివలన మోక్షంబును గలుగునని వేదంబువచింపుచుండ శైవు
లు భవభయహరణంబునకై భప్రంగొల్చెదరు. విస్మయంబయ్యెడు.
నిత్యసూరులు సేవింపుచు, నిర్మలము, జ్ఞానానందస్వరూపము తమః
పారంబునై వైకుంఠంబుండ దానినొల్లక యకటా శైవులు భూతభే
తాళజాతభీతిదంబునునశ్వరంబునగు మహేశ్వరపదంబు గోరుదురు. వి
శ్వావసువు సఖుడాగుణంబు గ్రహియించి కౌతూహలంబునొందుము.

నిత్యంబీశైవులుశుద్ధులై స్నానసంధ్యాదికర్మంబులాచరింతురు. వేదశాస్త్రాదులభ్యసింతురు. యజ్ఞంబులొనర్తురు అతిథులంభక్తింతో బూజింతురు. క్షేత్రంబునగు సాంబునింబూజింతురు. ఇట్టిధర్మములుగల వీరి మెడల కించిద్దోషంబుగలిగినను సహింపరాదా. మరియువినుము. ఇష్వుడుచేయు శివపూజవలన ఉత్తరజన్మంబున హరియందు భక్తిగలుగును. పాపంబులుపోవును మోక్షంబుగలుగును కావున నీజన్మంబున శివపూజ చేయుటచే ఫలహానిలేదు. మఱియు విష్ణుభక్తింగోరు శివభక్తివలన భద్రంబగు శివభక్తిగలవాని దారలుజారలుగారు. ధర్మపరాయణులై యుందురు. విష్ణుద్వేషంబె యశేషదోషంబులలో విశేషంబై నదివిను. విష్ణుద్వేషంబు విషంబువలె నాస్తిక్యంబుం బుట్టించును. నరకంబుగలిగించును. పారిగల్భ్యంబునుగొట్టును. సంపదనశింపజేయును. ఆయుస్సు తగ్గించును. సమస్తపాపంబులు గలిగించును సత్యమట్లయినను అద్వైతికవృత్తులై శివభక్తినభినయించు పాషండవేషంబు హృదయంబునకు భయంబుగలిగించెడి అభవ్యమార్గ మాశ్రయించి లలాటంబులబూడిదె పూసికొనిజడలుధరించివేదోచ్చారణంబుమానిశ్మశానాగ్ని సదృశదృశులై పిశాచములంబోలె వీరలు తిరిగెదరు. వీరలరీతిమతికి జుగుప్సగలిగించెడిని మానహీనులును, సిద్ధిరహితులునై యీపాషండులు గిరీశుబక్తికరించి లింగదర్శనంబున ధనంజయాప్తింగోరుదురు. మఱికొందఱు దీర్ఘంబులువంకరలునగు నఖములుగలిగి గర్దభతుల్యులై శౌచమైనజేయక యూర్ధ్వబాహులై నీచులభిక్షింపజేయుదురు.

విశ్వావసువు? గుణంబులైకొమ్ము. వీరినిడగడకుము. జితేంద్రియులై శీతాతపంబులుసహించి కష్టంబులగు నుపవాసంబుల గృశించిన కళేబరంబులుగలిగి పుణ్యస్థలయాత్రలుచేసి పాపంబులం బాఁడదోలిన యీపాషండులయందివి గుణంబులుగావె. అనికొండొకమెచ్చు నీక్షించి శంకింపుచు వీరెవరోయుదయమున నెలేచి పుస్తకహస్తులై తిరుగుచున్నారు? కృశానువు చక్కగజూచినవ్వి, జ్యోతిశ్శాస్త్రమహాసముద్రంబునం సామాన్యవిశేషరూపంబులను కల్లోలంబులోని కొన్నితుంపురుల

ను లోకంబులు నేర్చి తాముమహాపండితులమని తలచి ధనికులయింట్లకుం
జని యీజ్యోతిష శాస్త్రములు నీకాయువ్వు గలుగును. నీకు భాగ్యముగలుగు
ను. నీకుబిడ్డలుకలుగుదురని మాయచేసిచెప్పి ధనము నాకర్షింతురు.
యీదృశులగు దైవజ్ఞులు జాతకములు వ్రాయుదురు. అదిమంచిదిగాని,
చెడ్డదిగాని, ఫలముకనుపించునేని తనమహాత్మ్యమును లేనిచో లగ్నముహూర్త
మును, తనసామ్ముల్లాగును, మనుష్యులకు సుఖదుఃఖరూపంబులగు ఫలం
బులువిధి నిర్మితంబులై గలుగుచుండుగాని, దైవజ్ఞుండు నేనిదివరకె చెప్పి
తినని బొంకు. విధినియతములైన ఫలంబులనుభవింప వలసిన జనులకీజో
స్యంబు చెప్పువాడు. మేషవృషభమిథునాదిరాశి పరిగణనంబుచేయుచు
నైశ్వర్యముడిచి జనుల భ్రమగొల్పును. దైవజ్ఞుని సత్యవాదియగునేని వాని
వచనంబులు వినుకేలా శరీరధారులు తమపూర్వకృతపుణ్య పాపరూప
కర్మంబులంబట్టి సుఖదుఃఖరూప ఫలంబులనుభవింతురు. అది మొదలనే
దైవజ్ఞుడు చెప్పెనేని యహాహా పిమ్మట దానప్రేమిగలదు చెప్పుము. వి
శ్వాసముపు ఐహికాముష్మిక కర్మానుభవజ్ఞానశూన్య మోగులగు సిద్ధాం
తుల నిందింపకుము.

ఎచ్చట దైవవిదుండుండ డచ్చట దైవనిత్యకార్యంబులు సలుపవీ
లుండదు. తార తెలియదు. నక్షత్రప్రవేశగ్రహచారంబు తెలియదు. తి
థులు తెలియవు కావున జ్యోతిష్కులపలుకులు మృషలని తెలిసినవారనరు.
సూర్యచంద్రగ్రహణంబులు ముందు తెలిపనేని పుణ్యస్థలంబులకుంబో
యి తానంబాడి తాపత్రయానలంబు చల్లార్పవచ్చు. శుభప్రాప్తిముం
దు తెలియంబడెనేని మనంబునకుత్సాహంబును, సంతోషంబును గలుగు.
అనిష్టప్రాప్తి దెలిసెనేని, జపహోమాదులచే శాంతిగావింపవచ్చు. కా
వున దైవజ్ఞవచనంబుల విశ్వాసంబుంపవలయు. చంద్రునివృద్ధిక్షయం
బులు, సూర్యచంద్రులగ్రహణంబులు, గ్రహోదయాస్తమయంబులు
మొదలగు ఫలంబులం జనులు గనుచుందురు. కావున స్థాలీపులాకన్యా
యంబున దైవజ్ఞునివచనంబులన్నియుం బ్రమాణ్యంబులెయగు. దైవజ్ఞ
డు లేని గ్రామంబు, పండితుండుండని రాజసభను వేదములుగని

పుత్రిని రాజులేనిరాష్ట్రమును, శుచిగానుండనిభార్యను, హరిచరిత్రలేని కావ్యమును, విషయములను బోధింపలేనిగురుని బుద్ధిమంతుడగువాడు విడువందగు. కృశానువు ? అళ్లియని యొకదెసం బరీక్షించి యుపహసించి మిథ్యలగు నౌషధంబులచేతను అబద్ధకషాయములచేతను అసహ్యములగు లేహ్యములచేతను మంచివిగాని తైలములచేతను వైద్యులగువిదురోగులను మోసంగి తమకడుపులు నింపుకొందురు. ఈమాయావైద్యులకు ధాతుజ్ఞానములేదు. వైద్యశాస్త్రంబు దెలియదు. రోగనిదానము దెలియదు. వస్తుగుణంబు తెలియదు. అట్లయినను వైద్యులని చెప్పి మూఢులును ఆర్తులునగు రోగులప్రాణధనములు మృత్యుభృత్యులై లాగుదురు. కషాయములవలనను లంఘనములవలనను రోగముకుదిర్చి తన యౌషధమువలన రోగముకుదిరినదని చెప్పి వైద్యుడు రోగియొద్ద సొమ్ము రాబట్టును. విశ్వావసువు ? లోకోపకారులగు వైద్యులయెడ వయస్య దూషణందగదు. రోగిశిరోవేదనంబు గలిగి స్వరంబు సన్నగిల్లి జ్వరంబుచే శరీరంబున తాపంబుగలిగి యింద్రియంబులు క్షీణించి, బంధువులునిరాశులయి దుఃఖింపుచుండ నాడికనుపడకయుండ ధైర్యముకలిగించి రోగోపశాంతికలిగించు వైద్యునికంటె నుపకారిగలడె. లోకంబున జనులు దైవవశంబున రోగంబులుగలిగెనేని వైద్యుడని వాడుకపడినవానిని శాస్త్రము దెలియనివానినైన బిలుతురు. లోకోపకారి రోగముకుదురునట్లు చేసిన వైద్యుని జనులువిడుతురు కృతఘ్నులుగారా ! ఇది కష్టమగువిషయము. యజ్ఞముచేయించిన వెనుక ఋత్విజునితో యజమానియు రేవు దాటించి గట్టెక్కించిన నావికునితో దాటినవాడును, యుద్ధమునబోరి దెబ్బలుదిని జయముగల్గించిన భటునితో ప్రభువును, గమ్యస్థానముచేర్చిన వెనుక మోచినవానితో మోయించుకొన్నవాడును, వారలతో భోగించినపిమ్మట వేశ్యలతో జూదరియు రోగనివృత్తి చేసినపిమ్మట వైద్యునితో రోగియు, సామీప్యమువలసినచ్చెనని ద్వేషపడుదురని కవులు వర్ణింతురు. విమానముముందునకుబోనిచ్చుచు కృశానువాక్షేపింపుచు సఖుడా శాస్త్రప్రతిషిద్ధవద్యులగునీకవుల చర్యంజూడుము. కటకటా యీ

కవులంజూడుము చక్కనివాక్కులతో రమారమణుం బ్రీతింపఁ సమ
ర్థులయ్యు నల్పులును కుటిలులునగు రాజులను వర్ణించుచున్నారు.
దూరంబునుండి రామనాథుని యభిషేకార్థంబు దెచ్చిన గంగాజలంబులు పాదు
లకుంబోయువారు గలరె. నుతించువారల పాపంబులంబాపు హరిగలఁడు.
అయినను కవులుమంచివాక్కులతో స్త్రీలనె వర్ణింతురు. వృద్ధోపసేవ
గాని రాజుదైవకిరీటధారణయోగ్యములగు మాణిక్యంబులు తెనుకుక్క
కుగట్టినట్లున్నది. విశ్వావసువు? అజ్ఞానతిమిరవారకులగు కవులనట్లా
డకుమా, వయస్యా! కవులుగొందఱు రాజులకు కృతులిచ్చియుండుదురే
నను గొందఱు భగవంతుంగొనియాడుదురట్టి కవనంబులు వ్యర్థంబులు
గావు. మహాదాతలైన ద్రవ్యంబుకొంత యపాత్రులకును యిచ్చును.
పాత్రులకిచ్చియుండును దీనమహాపుణ్యంబు సంపాదింపఁజాలియుండును.
శ్రేయఃప్రదంబగు భగవత్కథనే కవులు కావ్యముగఁజేసి యందు శృంగా
రవీరాదిరసంబులు వర్ణింపవచ్చును. ఇట్లు వ్యాసవాల్మీక్యాదులు భా
రతరామాయణాదులం జేసినారు వానింజూడదగును. అదిమార్గంబగు
ను. నరస్తుతిచేయుకవుల నిజముగ శ్లాఘింపఁగూడదని పండితులందురు.
కవులవనీపతులంజక్కనిపద్యములంగూర్చి నుతింతురు. ఇతరులు నుతింతు
రుగాని వారిపలుకులు వినవింపులుగావు. కవులుపద్యంబులల్లుటలోను ఇ
తరులు చెప్పుటలోను భేదంబుగలదు. ఎట్లయినను నరస్తుతి దోషమే
యగును. ధనాశయట్లు చేయుచున్నది. వాల్మీకి వ్యాస పరాశరాది పూ
ర్వకవులు జగత్పూజ్యులయిరి. ఆధునికకవులగోష్ఠియును లోకోపకార
కంబె కావున గుణజ్ఞులు ఆధునికకవులను బూజింపఁదగుదురు. మాఘమ
యూరాది మహాకవులందఱనేకగ్రంథంబులంజేసి వాసికెక్కిరి. వారికృ
తులవలన జగంబులకానందంబుగలిగె. సంపదగలిగినపుడు గర్వంబు లే
మియు, సాహిత్యంబుండెనేని పాండిత్యంబును, సమర్థుడగునేని పరోపకా
రమొనర్చుటయు, సామ్రాజ్యంబున్న దాక్షిణ్యంబును, ఔదార్యంబు
న్నం బ్రియవాదితయు, ఆచార్యుడగునేని జ్ఞానంబును గలిగెనేని యుక్త
మంబని పెద్దలువచింతురు. ఇదితెలియుము. భక్తాగ్రేసరుఁడవు, భట్టనా

ధుడు, శఠారిసరోయోగి భూతయోగి, మధురకవి మొదలగు ధన్యులు
తమ శ్రీసూక్తులచే లోకంబులం బవిత్రంబులుగ జేయుదురు. కృశాను
వు? విమానంబునంబరపి పార్శ్వంబుగలయుంగనుంగొని, మూఢుమోయి
తర్కశాస్త్రచింతనంబునన్వృథాకలహంబునొందెదు వీరంగంటె, కర్మం
గూర్చిచెప్పెడు, మీమాంసాశాస్త్రంబును బ్రహ్మంబుంగూర్చి చెప్పెడు
వేదాంతశాస్త్రంబున్నేర్చికొనక యీతార్కికులు ప్రత్యక్షాదిప్రమాణం
బులంగూర్చి ఘోషింపుచు వృథాకంఠశోషనొందుచున్నారు. పర్వతం
బుపై పొగగలుదుగాన నచ్చోట నగ్నియున్నది ఇదియనుమితికాదు ప్ర
మాణమని వాదంబులుచేయు తార్కికులు వాక్కలహంబులచే సకలం
సీనులయ్యెదరేగాని జనులును ఈమేపాండిత్యంబెంత బరుద్భుతంబును. ఈకాకికి
దంతములెన్నిగలవు. అని నిరంతరపరిశీలనలచే పండితులగుదురు. ఈతా
ర్కికులవాదంబులు వ్యర్థఫలంబులు. కంటివె యీతార్కికుడు, వేదవా
సనలెఱుగడు. వేదాంగములుముట్టడు. ఒకప్పుడైన బురాణములజదువ
డు. స్మృతులలెక్కగొనడు. పరలోకసాధనప్రయత్నమువిడిచి యక్క
రకురాని కుతర్కముల యొక్కవాదముతో తనయాయుస్సు వెచ్చబు
చ్చుచున్నాడు. ఈమూఢులగుతార్కికులు కష్టపడి కుతర్కంబులు కొ
న్నిచదివి, అవచ్ఛేదక, వ్యాప్తి, అనుమితి, ఇత్యాదికొన్నిపదంబులు
వాచోవిధేయములుగజేసి సభలకేగి, ఘటః, పటః, ఘటాత్, పటాత్,
ఇత్యాది కర్ణకఠోరంబులగు శబ్దోచ్చారణంబులతోనుండి లజ్జింపక ప
ఠింతురు. కాని వారింజూచినంబండితుండు సిగ్గుపడును. విశ్వావసువు?
వివిధోపాయులగు వీరిని నవమానింపకుము తర్కంబుచదివికేని, మో
హంబునశించి బుద్ధినిర్మలంబగును సంస్కృతిభాషావ్యవహారశక్తికలు
గును. శేఱొకశాస్త్రంబునేర్చికొన సాహాయ్యంబగును కనుకతర్కశా
స్త్రాభ్యసనంబు నిందింపకుము. కాలంబంతయు కావ్యపఠనంబునవెచ్చి
వ్యాకరణశాస్త్రపారంగతుడయినను తర్కంబు చదువడేని సభలో వా
దంబునచ్చనేని నోరెత్తలేడు. ఇంతకంటె నవమానంబుగలదె. వేయే
ల, ఈపండితులు లక్షణవేత్తలుగరు. పదార్థతత్త్వమెరుగరు. వీరియుక్తు

లు నిరస్తములయినవి గావు. అట్టివారు తర్కము చదివినవారుగారు.
వారిజోలి వేల. అని నిరూపించి, తర్కసముద్రం బపారంబు. విస్మయం
బయ్యెడు. ఏలన. అక్షపాదుండు, సర్వమహర్షిశ్రేష్ఠుండునగు సకలకళా
నిధి దీనినిర్మించినాండనుచున్నవాడు. అని మఱియు నాలోచించి శ్లా
ఘించి భాసర్వజ్ఞ, అక్షపాదుండు, ఉదయనుడు, గంగేశ్వరుడు, శశధరుడు
మొదలగువారు తర్కశాస్త్రంబుం జేసిరి. హృదయాంధకారంబుపోగొ
ట్టిరి. కృశానుపా నిమానంబు నితరదిశకుబోనిచ్చి యూహింపుచు, ఇ
న్నటంగూడిన మీమాంసకుల సంఘనందనకుము. వీరు వేదప్రమాణ్యం
బొప్పికొన్నను, అనేకలోకంబులకు శేషియు పురుషోత్తముడునగు శ్రీ
మన్నారాయణుని సునినియుక్తులు బ్రహ్మంబని యుద్ఘోషించినను నీరం
గీకరింపరు. మనమీమాంసశాస్త్రకర్తలు శబరాదుల శబరులంబోలె భ
గవద్భక్తులకు వంద్యులుగాని వారలనిందింపనగు, వీరలు విశ్వంబు లీశ్వ
రమందురు. వసిష్ఠాదిఋషులసత్త్వనోష్టవి. దేవతలకు చైతన్యంబు లేదం
దురు. వేదార్థనిర్ధారణాదరులగు మీమాంసకులపై గత్తికట్టను. వీను
మని విశ్వావసుండు.

మొదట ధర్మంబు ధర్మప్రమాణంబు ధర్మభేదంబులు ధర్మాం
గంబులు ప్రయోగంబు పూర్వాపూర్వాధికారంబులు ప్రకృతి కర్మసా
మ్యంబులు మంత్రంబులు, తంత్రంబులు, ఆర్థికసిద్ధియు వినిబహువి
ధంబుల నయశాస్త్రజ్ఞులు విచారించి వేదంబునకు రక్షకత్వంబుగలిగించి
మీమాంసాశాస్త్రంబురచించిరి. అదిసామాన్యులకు శక్యమా, కావు
న భగవంతుండగు జైమినిమునిశాసనంబు వైదికులందఱుల్లంఘింపరు.
నైయాయికులు, వైయ్యాకరణులు, వేదాంతులు, మీమాంసకులతో
వాదంబు గలిగినపుడు మీమాంసాశాస్త్రంబునకు బాధకంబు గలిగ
నేని మాటాడనేరరు. యుక్తిదోషదు మీమాంసకుల దోషంబెట్టిదో తె
లిసితో? ప్రపంచమున కీశ్వరుడు లేడందురు. దేవతలకు చైతన్యంబా
ప్పరు. ఇయ్యవి రెండును, కర్మప్రధానంబని చెప్పుటకును కర్మయందు
శ్రద్ధగలుగుటకు నుద్దేశించియె కల్పించిరి. మఱియు నాలోచించి సబ


బహుమానంబుగ నాగమహాపవిచారియు, అధికరణ సహస్రశిక్షిత విప
క్షుండును యోగియునగు జైమినిస్వామియెడ మదీయహృదయంబను
రాగిల్లియున్నది శబరకుమారిల పార్థసారథ్యాదులు, విశ్వమాన్యులై
తంత్రంబులంబోషించి జయమునందెదరు. అట్లగునని విమానమన్యది
శకు నడిపిచూచియు సహసించి టిడ్డాడ్ దఘ్నజ్మాత్రచయస్ఠ్వజ్, డుకృ
ఞ్ కరణే, యనియిట్లు సూత్రంబుల జదువుచు, కర్ణకఠోరంబులగు శ
బ్దంబులుచ్చరింపుచు వైయ్యాకరణులు కాలంబుపుత్తురు. పాణినిచేసి
న సూత్రంబులంజదివి శబ్దనిష్పత్తిందెలిసియు ఈవైయాకరణులు, వి
ష్ణుంగృతులచే గీర్తింపలేక వ్యర్థశ్రములయ్యెదరు. సమస్త పదార్థజా
ంబులు పక్వంబుచేసి మందాగ్నిగలవారలు భుజింపవేడినట్లున్నది. ధరణ్యా
భరణులగు వైయాకరణులయొక్క లేశక్లేశంబులాపాదింపకుమని విశ్వా
వసుండు. కృతదురిత నిరాకరణంబగు వ్యాకరణంబుచదివిన చతురుడు
పండితుల లెక్కించునపుడు కనిష్ఠికయందేచేరును. పాతంజలాభ్యాసం
బును, విష్ణుభజనంబును, గంగాస్నానంబును మరణపర్యంతంబు పవిత్రం
బుచేయునని వైయాకరణులు చెప్పుదురు. వ్యాకరణశాస్త్రంబుచదువ
నిమానవులు పండితసభలందు ధనుర్విద్యాకౌశలంబులేనివాడు, నేరని
వాడు, నతిరథులుగల యుద్ధభూమింబోలె జొరజాలరు. వ్యాకరణౌష
ధంబు పుచ్చుకొనినవారు వాక్పటుత్వంబు గలిగియుందురు. ఏదేనియొక
మాటపలికినను శరీరమున కంపముగలుగును. కృశానువు? శతకోటిపా
ణినిగదితమగు వ్యాకరణముకంటె పాణినిగదితమగు వ్యాకరణమాదరిం
పబడెను, శబ్దతత్వంబు నిర్దుష్టంబుగ జెప్పంగావునం బాణిని వ్యాకరణం
బె యనౌపాధికంబుగ నాదరింతురు. పాణినిసూత్రంబు కంఠంబునంబెట్టి
న సుదృక్సముద్వాహంబగుగాదే. బుధుండు వర్ణధర్మంబులెఱింగి విధివం
తంబుగ బ్రయోగించుంగదా అని విమానము నొండొకదిశకు కదలిం
చి ముందటగనుంగొని సఖుడా ధనచపలత్వంబున నామ్నాయంబుల వి
క్రయించు ఛాందసులంజూడుము. చిత్తచాపల్యంబునన సంతుష్టులైనెల
నెల జీతంబులంగొని శిష్యులకు వేదాధ్యయనంబుచెప్పెడు ఛాందసులం

జూడనకటా కష్టమయ్యెడు విశ్వావసువు సభాయిట్లనుము. భృతిగొని వీరలిట్లు శిష్యులకు శ్రీమద్ది వేదంబులం జెప్పరేసి యజ్ఞానిర్వహవాద యు నిర్వీతానయునగును. కృశానువు. నీమాటలు విరుద్ధంబులయ్యెడు వేదంబులుండ నేని యజ్ఞంబులుజరుగ నె. విశ్వావసు? వినువిస్పష్టమెయగు నామ్నాయజ్ఞుడు యజ్ఞంబున యజమానియయ్యె నేని యయ్యజ్ఞంబునాడు మాత్రియజ్ఞంబగును. కృశానువు? మఱియొక దెసవిలోకించి యుపహాసించి యిహపరసౌఖ్యదూరులగు నీరాజసేవకులం గనుంగొనుము. వీరికి, సంధ్యలేదు విష్ణుపూజలేదు. ప్రాతస్సాయంకాల హోమములున్న వేదార్థవిచారములేదు. వేళకుతిండిలేదు. నిద్రికవకాశములేదు. కావున రాజసేవకులకు ఇహపరలోకసౌఖ్యములు రెండును లేవు. విశ్వావసువు బహుజనపోషకులయిన వీరలనింద సేయకుము పాపభూయిష్టంబగు నీకలియుగంబున దమశరీరసౌఖ్యంబు పాటింపక తమధర్మంబుల నప్రమత్తులై యుండి, బంధులకు బహువిధంబుల నుపకరించుచు బహుజనపోషకులై యుండు రాజసేవకుల నిందదగదు. అనియిట్లు దివ్యక్షేత్రంబులం జూచి యంజలించి కృశానుదుద్దేశించి, రంగాదిధామంబుల బహుకాలంబుగ సన్నిధిచేసినదియు గంగాపవిత్రితాంఘ్రియు, విశ్వవిలోకనంబును వరదంబు నాతిక్షాహారంబునగు జగన్నిదానంబునకు నమస్కరింపుము. కృశానువు. ఇందు తృతీయపాదార్థంబు నాకుబాగులేదు. నీవుచెప్పిన హాలోచనంబులు పుష్పనష్టలై యుండనెట్లు చూడగలుగుదగింబెట్లు విశ్వావసువు. సఖుడా చంద్రసూర్యులు నేత్రములుగగలవాడని శబ్దశ్లేషతోచక్రధరుస్తుతింపుచున్నావుగావున నీదోషము నాకుకలుగదు. ఇదివినుమోయి, నీలమేఘవర్ణుండును, శ్రీసహాయుండును, చింతామణిసదృశ కటాక్షవీక్షణుండును విశ్వాత్మకుండును, సూర్యచంద్రలోచనుండును, సుగ్రీవమిత్రంబును కుశలవబ్రహ్మపుత్రులు గలవాడును నగువాడు శ్రీయస్సుమిగుల నిచ్చుగాక. సభాసారార్థంబువినుము. బహుళిదుష్కృతపూర్ణంబు కలియుగంబైనను లోకంబుల సజ్జనులు నుందురు కావున విశేషజ్ఞులు సరసులు రాదుల నూరక శ్రేయోభిలాషినిందింపందగదు. కృశా

నుచు, సిద్ధాంతంబునకుం బూర్వపక్షంబుంబోలె. సమస్తవస్తువులను గుణములు బలపడుటకె నిందించుటనాశైలి. ఇట్లుజనంబుల స్వభావంబులు చెప్పికొనుచు మధుమథన పవిత్రక్షేత్రంబులసేవించి, ధన్యులై, మార్గంబున నత్యంతసఖ్యంబునం బ్రమోదింపుచు సుఖంబుగ కృశానువిశ్వావసులు నిజగృహంబులకేగిరి. సకలలోకసుఖంబులుగలుగ దివ్యదేశంబుల నర్చోత్సవాదులు వర్ధిల్లుగాక. అపగతభవరోగులై యజ్ఞంబులోని ద్విద్విజులు మేలుపొందుదురుగాక. లక్ష్మణార్యపక్షంబు జయమొందుగావుత. వేదాంతదేశికుల వచనంబు జయంబందుగాత. వేదమార్గం బభివృద్ధిం బొందులుగాత. ప్రసన్నుడై శ్రీనివాసుడు జగతీయందు వర్ధిల్లుంగాక. బహుదోషభరితమగు నాగ్రంథంబునేను సజ్జనులు కృశానువులుగాక కరుణించి ప్రసన్నులై విశ్వావసువలె యుండవలెనని వేడెద॥ శ్రీ. శ్రీ. శ్రీ.

సంపూర్ణము.

౧౮. పేజిలో. భిల్లపల్లికి. అర్థము ॥ ౧ హరిశ్చంద్రపురం
శబరగ్రామం.



మంగు వేంకటరంగనాథరావు,
బుక్కుసెల్లరు, గోదావరిజిల్లా కాకినాడ.